JEE MAIN - 2023
ఆలిండియా టాప్ ర్యాంకులతో జెఈఈ చరిత్రను తిరగరాసిన నారాయణ
ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 3 ర్యాంకులు నారాయణవే
2 5 6
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

JEE MAIN - 2023
వివిధ కేటగిరీలలో 5 ఫస్ట్ ర్యాంకులు నారాయణవే
1 1 1 1 1
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95, పేజీలు : 10+4 వెల : 6.50



# NARAYANA BELOW 100 ALL CATEGORY RANKS

| Rank | Name | Appl No |
|---|---|---|
| 11 | V V S S PRAKASH | 230310280808 |
| 11 | V.HEMANTH KUMAR | 230310310804 |
| 12 | DESHANK PRATAP SINGH | 230310167803 |
| 12 | NARAYANA RIKHITH | 230310120392 |
| 13 | B.SOMANATH VASANTH | 230310278801 |
| 14 | SUJAY A | 230310210373 |
| 14 | ABDUR REHMAN MD | 230310517018 |
| 14 | BHARATHYANADI Y | 230310156387 |
| 15 | DHEERAJ NAIK N | 230310230541 |
| 16 | EBRAHIM | 230310410470 |
| 18 | DHEERAJ KUMAR M | 230310241601 |
| 18 | V PREM SANTHOSH | 230310311191 |
| 19 | VENNELA YASASVI NAIDU | 230310115380 |
| 19 | PRANAV MAREPALLI | 230310267766 |
| 19 | BANOTH THARUN TEJ | 230310216243 |
| 20 | B. VAISHNAVI | 230310331282 |
| 21 | AJAY KUMAR PUDI | 230310253414 |
| 23 | SRIRAM MANI TEJ | 230310395230 |
| 24 | HITEESH KUMAR K | 230310750576 |
| 25 | M.L.N.MADHAV BHARDWAJ | 230310256940 |
| 26 | SOHAM DAS | 230310332864 |
| 27 | RAKESH DIVVELA | 230310075687 |
| 27 | KASTURI UMESH | 230310477280 |
| 28 | M NAIDU SUVVADA | 230310160738 |
| 29 | JOEL TENNY S | 230310413898 |
| 30 | L SAI HARSH | 230310233438 |
| 30 | PAARDHEEV KUMAR VOGGU | 230310437446 |
| 30 | N.K.VISHWAAJITH | 230310366546 |
| 32 | MODEM MANOJ VARMA | 230310300379 |
| 34 | MANYAK SONI | 230310210909 |
| 36 | JASWIN REDDY M | 230310080043 |
| 36 | CV KARTHIK SAI | 230310153810 |
| 36 | SURESH GUGULOTH | 230310439597 |
| 37 | K PUSHPA KUMAR REDDY | 230310417393 |
| 38 | ASTEEK NARAYAN | 230310176703 |
| 38 | SHASANK REDDY PINNU | 230310074035 |
| 39 | HARSHA VARDHANM V V | 230310117014 |
| 40 | C MIKHIL | 230310088534 |
| 41 | TEJA SRI PEELA | 230310130947 |
| 43 | VARUNSIVA SAI M T | 230310436436 |
| 44 | RISHI PALLEPOGU | 230310438557 |
| 45 | RIDAM JAIN | 230310159797 |
| 46 | OM CHAUDHARI | 230310621917 |
| 49 | A KAMESHWARA RAO | 230310435335 |
| 49 | JARUPULA ROOPESH | 230310147554 |
| 49 | GUJJULLA NARESH | 230310417572 |
| 50 | HOMA PRAMODH VARRI | 230310176381 |
| 52 | MADHAV POTHINA | 230310178684 |
| 52 | P.B. AKIL TEJA | 230310418687 |
| 55 | S VENKATA ADITYA | 230310655506 |
| 55 | ANANYA LATCHUPATULA | 230310134049 |
| 57 | K AASHRITHA REDDY | 230310281018 |
| 58 | SANCHANA AJAY KUMAR | 230310216081 |
| 58 | GANGADHARA RAO MEDA | 230310422501 |
| 60 | KRISH TUNDWAL | 230310135190 |
| 62 | GONE NISHANTH | 230310133017 |
| 62 | ANKUSH CHOUDARY | 230310051752 |
| 63 | MANOHAR KUMBHA | 230310487154 |
| 63 | K REDDY SAMIREDDY | 230310405497 |
| 65 | BALAAJI REDDY N | 230310107985 |
| 65 | SRUJAN RAJ REDDY CH | 230310099568 |
| 66 | BAVURUPUDI RITWIK | 230310276153 |
| 66 | B SAI AAKARSHA NAIK | 230310184350 |
| 67 | V HEMANTH REDDY | 230310125263 |
| 67 | J ADARSH | 230310132390 |
| 67 | M SAINATH | 230310469546 |
| 69 | SWAYAM SARTHAK | 230310173186 |
| 70 | ANU SRI M | 230310136207 |
| 71 | M VENKATA PRANAY | 230310180903 |
| 72 | VVS SURYA PRAKASH | 230310280808 |
| 73 | DOMA GOWTHAM REDDY | 230310088658 |
| 73 | K RAHUL KUMAR REDDY | 230310206938 |
| 74 | K RAGHAVENDRA REDDY | 230310469960 |
| 76 | CHAGANTI VAMSHI | 230310260455 |
| 79 | AMARA GAYATRIMANAM | 230310373507 |
| 80 | B.SOMANATH VASANTH | 230310278801 |
| 81 | SAI DEEPIKA LAVOORI | 230310280444 |
| 82 | KARTIK GOYAL | 230310053030 |
| 82 | L. NIKHIL | 230310290744 |
| 84 | I. SATHWIK GOUD | 230310429901 |
| 84 | V SRINIVAS KRISHNA K | 230310665030 |
| 85 | ACHINTYA MATHUR | 230310138499 |
| 85 | P. SRUJAN SHYAM | 230310468392 |
| 87 | E. ABHILASH | 230310302605 |
| 90 | YASH KRISHNANI | 230310669290 |
| 92 | VIGNAN SRIKESHBATHINI | 230310189777 |
| 92 | Y. RAGHAVI | 230310242015 |
| 94 | NAGA MANI LAKSHMI S | 230310382833 |
| 95 | THAMMANENI DHEERAJ | 230310420938 |
| 98 | B. PRASANTH | 230310404128 |
| 99 | NAGA SAI MANDA | 230310658207 |
| 100 | SUMEDHSS | 230310488285 |
| 100 | VENKATA PAVAN KUMAR T | 230310179376 |

## ప్రత్యర్థులెవ్వరు సాధించలేని నారాయణ ఫలితాల వృద్ధిశాతం

| Category | 2022 | 2023 | Growth |
|---|---|---|---|
| 10 BELOW ALL CAT. | 10 | 17 | 70% Growth |
| 100 BELOW OPEN CAT. | 16 | 25 | 56% Growth |
| 100 BELOW ALL CAT. | 93 | 112 | 20% Growth |
| 1000 BELOW OPEN CAT. | 113 | 158 | 40% Growth |
| 1000 BELOW ALL CAT. | 579 | 675 | 17% Growth |

**TOTAL QUALIFIED NARAYANA STUDENTS FOR JEE ADV. 2023**

**19129**

Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice

SRAMAYEVA JAYATHE

# నారాయణ విద్యాసంస్థలు - ఇండియా



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95, పేజీలు : 10+4 వెల : 6.50


రెజ్లర్ల డిమాండ్ల పరిష్కారానికి హామీ

గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్ర చికిత్స 5లో



ఎర్ర గంగిరెడ్డి

## వివేకా హత్యకేసు సిబిఐ కోర్టులో లొంగిపోయిన ఎర్ర గంగిరెడ్డి

**పులివెందుల, మే 5, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి అలియాస్ తుమ్మల గంగిరెడ్డి శుక్రవారం హైదరాబాదులోని సీబీఐ కోర్టులో లొంగిపోయారు. ఏప్రిల్ 30వ తేదీన తెలంగాణ హైకోర్టు ఎర్రగంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు సీబీఐ కోర్టులో మే 5లోగా లొంగిపోవాలని, లేనిపక్షంలో సీబీఐ అధికారులు ఎర్రగంగిరెడ్డిని అరెస్టు చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఎర్రగంగిరెడ్డి సీబీఐ కోర్టులో లొంగిపోయారు. వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడిగా, హత్యకు ప్లాన్ రూపకల్పనలో ఎర్ర గంగిరెడ్డి ప్రధానపాత్ర ఉన్నట్లు సీబీఐ అధికారులు గుర్తించారు. ఎర్ర గంగిరెడ్డి ఆదేశాల మేరకే దస్తగిరి, ఉమాశంకర్‌రెడ్డి, సునీల్‌కుమార్ యాదవ్‌లు హత్యచేశారని, ఈ హత్యవెనుక వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలు ఉన్నారని, వారి ఆదేశాలతోనే ఎర్రగంగిరెడ్డి ఈ ముగ్గురితో కలిసి హత్యకు పాల్పడినట్లు దస్తగిరి పలు మార్లు తన వాంగ్మూలంలో తెలిపారు. సీబీఐ అధికారులు కూడా ఎర్రగంగిరెడ్డికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని తెలంగాణ ≫7



## అమరావతి పరిధిలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

### మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న రైతుల పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పేదల ఇళ్లస్థలాల పట్టాల పంపిణీకి ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్-5 జోన్‌పై రైతుల పిటిషన్ ఏపీ హైకోర్టు తిరస్కరించింది. ఇళ్ళ స్దలాల పంపిణీ కోర్టు తీర్పుకు లోబడి ఉండాలన్నారు. రాష్ట్రంలో సీర్డీఏ పరిధిలోని ఏ ప్రాంతానికి చెందిన పేదలకైనా రాజధాని అమరావతిలో 1134 ఎకరాల్లో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు(550,65 ఎకరాలు), ఎన్టీఆం(583.93)జిల్లా కలెక్టర్లకు భూబదలాయింపు నిమిత్తం సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతిని ఇస్తూ పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఈ ఏడాది మార్చి31 జీవో 45 జారీ చేసారు. ఆ జీవోను సవాలు చేస్తూ రాజధాని ప్రాంత రైతులు యు.శివయ్య, కె.రాజేశ్, బెజవాడ రమేశ్‌బాబు, ఆలూరి రాజేశ్ కుర్రా బ్రహ్మా, కట్టా రాజేంద్రనాధ్ హైకోర్టులో వేర్వేరుగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసారు. ఆయా పిటిషన్లపై ఉన్నత న్యాయస్దానం ఈ అంశంపై హైకోర్టు వాదన ప్రతివాదనలు విన్నది, విచారణ ముగించినట్లు ప్రకటించింది. తీర్పును రిజర్వ్ చేసినట్లు వెల్లడించింది. ఈ పిటిషన్ వ్యవహారంపై మధ్యంతరం ఉత్తర్వులు ఇవ్వాలన్న రైతులవాదనలను హైకోర్టు త్రోసిపుచ్చింది. దీనిపై సుప్రీంకోర్టు రైతులకీలక వ్యాఖ్యలు చేసింది. ≫7

## సంపూర్ణ అక్షరాస్యత కోసం..

# 100% పట్టభద్రులు కావాలి

### వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బు జమ

### గత ఆరునెలల్లో 16,668 మందికి ఈరెండు పథకాలతో లబ్ధి: సిఎం జగన్




శుక్రవారం విజయవాడలో వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా ఖాతాలకు సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమం ద్వారా లబ్దిలభించాలంటే వధువు, వరులు ఇద్దరు కచ్చితం 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులనుప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్ళిళ్ళకు అరడగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి 2023 జనవరి- మార్చి త్రైమాసికం(మూడు నెలల్లో)లో వివాహం చేసుకున్న అర్హులైన 12,131 మంది లబ్దిదారులకు వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద రూ.87.32కోట్లు ఆర్థిక సాయాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్నొక్కి సీఎం జగన్ ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు. నేడు సీఎం జగన్ లబ్దిదారులకు అందించిన సాయంతో కలిపి గడిచిన ఆరు నెలల వ్యవధిలో 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' కార్యక్రమం కింద 16, 668మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.125.50 కోట్లు జమ చేసినట్లు ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు. జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా స్ధాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలోసీఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టీ. బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కల్యాణమస్తు కార్యక్రమంద్వారాను మైనార్టీ యువతులకు వైఎస్సార్ షాదీతోఫాను అందిస్తున్నామన్నారు. ≫7

## ఇక ఆర్టీసీలో బ్రేక్ జర్నీకి అవకాశం, మల్టీ టికెటింగ్ సదుపాయం కూడా.. 7లో

ఏ బస్సు మారినా

ఏకకాలంలో రిజర్వేషన్

మొదటి దశలో 137 పట్టణాలలో అమలు

## దక్షిణ మధ్య రైల్వేలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణ

రికార్డు నెలకొల్పిన ద.మ.రైల్వే 9లో



## మంటల్లో మణిపూర్

### తీవ్ర రూపం దాల్చిన హింస

### బిజెపి ఎమ్మెల్యేపై మూకదాడి

### పలు ప్రాంతాల్లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

**ఇంఫాల్, మే 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఉంగ్జాగిన్‌వాల్టేపై ఆ రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వాల్టేను ఇంఫాల్‌లోని రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌మెడికల్ సైన్సెస్(రిమ్స్)లో చేర్పించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గురువారం సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌తో మాట్లాడి ఇంటికి తిరిగి వెళ్తుండగా ఆయనపై ఓ మూకదాడికి పాల్పడింది. దాడిలో ఆయన డ్రైవర్ కూడా గాయపడ్డారు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి దాడి నుంచి తప్పించుకున్నారు. బిజెపి గతప్రభుత్వంలో వాల్టే గిరిజన వ్యవహారాలశాఖ మంత్రిగా పని చేశారు. వాల్టే గిరిజన కుకీ తెగకు చెందినవారు. ఎస్‌టి హోదా కోసం డిమాండ్ చేస్తున్న మైతై వర్గానికి వ్యతిరేకంగా మణిపూర్‌లోని గిరిజన సంఘాలు బుధవారం నుంచి ఆందోళనలు చేపట్టాయి. పర్వత ప్రాంతంలోని 10 జిల్లాల్లో గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. దాంతో, మైతై వర్గానికీ, గిరిజనులకూ మధ్య పలు చోట్ల ఘర్షణలు తలెత్తాయి. ప్రార్థనా స్థలాలు, వాహనాలు, దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘర్షణలను కట్టడి చేయడం కోసం సైనిక బలగాలను రంగంలోకి దించారు. పలుచోట్ల కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రాష్ట్ర జనాభాలో మైతై వర్గానికి చెందినవారు 53 శాతం వరకూ ఉండగా, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన వర్గాలు 40 శాతం వరకూ ఉన్నారు. దాంతో, మణిపూర్ సమాజం నిట్టనిలువునా చీలిపోయిన పరిస్థితి. ఈ హింసాత్మక ఘర్షణల్లో ఇప్పటికే పలువురుమరణించినట్లు తెలుస్తోంది. అయితే, మరణాల సంఖ్య ఎంత అనేది ≫7

# ఆరోగ్య సేవలు భేష్

### ప్రజావైద్యంపై రాష్ట్రప్రజలకు పెరిగిన నమ్మకం

### ఇంకా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం

### నాడు- నేడు వైద్యం పథకానికి రూ.3,830 కోట్లు వ్యయం: రాష్ట్ర ఆరోగ్యమంత్రి విడదల రజిని



శుక్రవారం అనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజల్లో ప్రజా వైద్యంపై నమ్మకం గొప్పగా వుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మరియు వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి వైద్యసేవలు అందుతున్నాయి, లంచాలు ఎవరైనా అడుగుతున్నారా, మందులు ఉచితంగా ఇస్తున్నారా, టెస్టులు బయట చేయించుకోవాలని సూచిస్తున్నారా అని ప్రభుత్వం తరుపున తామే ప్రశ్నలు అడుతున్నప్పుడు మెజార్టీ ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య మంత్రి విడదల రజిని శుక్రవారం అనంతపురం జిల్లాలో పర్యటించారు. మొదట ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ప్రజాప్రతినిధులను కలిసి నేరుగా సర్వజన ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించారు. ఆసు పత్రిలో పిల్లల విభాగం, గర్భిణీల విభాగంలో రోగులను ఆత్మీయంగా పలుకరిస్తూ వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఎంఐటి ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. అటు నుండి సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావైద్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో వైద్యులు ఇం టింటికి వెళ్లి రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టే ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. 49 వేల మంది పైచిలుకు మంది వైద్యసిబ్బంది నియామకాలు చేపట్టడంపై ఇతర రాష్ట్రాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రజావైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం జీరో వేకెన్సీ విధానాన్ని అవలంభిస్తోందన్నారు. 3820 కోట్ల ఖర్చుతో చేపట్టిన నాడు-నేడు వైద్యం పనులతో మౌళిక వసతులు ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామన్నారు. వాటిలో ఐదు కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరం ≫7

## పది రోజుల్లో టీచర్ల

# బదలీ ప్రక్రియ

### విద్యామంత్రి బొత్స



**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పది రోజుల్లో ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ ప్రారంభిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో శుక్రవారం మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశం అయ్యారు. కొత్త విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చించారు. బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వ ఆలోచనను ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ప్రభుత్వ ప్ర తిపాదనలు ఉపాధ్యాయ సంఘాలు ఆమోదించాయని బొత్స సత్యనారాయణ వెల్లడించారు. యాప్ వల్ల సమయం వృథా అవుతోందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయన్నారు. దీని ద్వారా పని ఒత్తిడి తగ్గిస్తామని బొత్స తెలిపారు. టీచర్లను బోధనపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు చెప్పారు. డిజిటలైజేషన్ చేసేలా అన్ని జిల్లాల్లో బైజూస్ కంటెంట్ పెడుతున్నామని తెలిపారు. అందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలు మొదలైన 3 రోజుల్లోనే విద్యా కానుక అందిస్తామన్నారు. విద్యా కానుకను ఒకే కిట్‌గా చేసి స్కూల్ పాయింట్లకు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన విద్య అందించడం కోసం ప్రభుత్వ కొత్త విధానాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ ఏడాది కేవలం 18రోజుల్లోనే పదో తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఎలాంటి లీకేజీ లేకుండాపారదర్శకంగా ఫలితాలు విడుదలచేయబోతున్నమన్నారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు బదిలీలకు సంబంధించి పాత సర్వీసులనే పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి ≫7



చేతికొచ్చిన పంటతో మిర్చి రైతు

## గుంటూరు మిర్చిని ముంచిన అకాల వర్షం

### ధరలేక దిక్కుతోచని స్థితిలో రైతులు

### ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు


**కె.సురేష్‌బాబు/ గుంటూరు**

రాష్ట్రంలో పలు చోట్ల అకాల వర్షాలతో వాణిజ్య పంట రైతులు లబోదిబోమంటున్నారు. విస్తారంగా వర్షాలు కురవటంతో వాణిజ్యపంటల్లో ముఖ్యమైన ≫7

# రాపాకకు ఇసి తాఖీదు

### దొంగ ఓట్ల వ్యవహారంలో విచారణకు ఆదేశాలు

### వెంకటపతి రాజా ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల కమిషన్



**కోనసీమ బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** రాజోలు శాసనసభ్యుడు రాపాక వరప్రసాదరావుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఝలక్ ఇచ్చింది. గడిచిన మార్చి 24న సఃనేటిపల్లి మండలం అంతర్వేదిలో 2019 సార్వత్రిక ఎన్నికలలో తన గెలుపుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తలలోకి ఎక్కారు. అంతేకాకుండా ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపికి ఓటు వేస్తే తనకి 10కోట్లు ఇస్తామని టిడిపి నుండిభారీ ఆఫర్ వచ్చిందని అయితే తాను తిరస్కరించానని గొప్పలకు ఒక ప్రముఖ నాయకుని మెప్పు కోసం ఉత్తమ కుమార ప్రగల్భాలు పలికారు. తనరాజకీయ ప్రస్థానం గ్రామసర్పంచ్‌గా తన సొంత గ్రామం చింతలమోరిలో ప్రారంభమైయిందని, అక్కడి నుండి ప్రతి ఎలక్షన్‌లో వేరే ప్రాంతం నుండి తనకు అనుకూలంగా ఉండే కొంతమంది వ్యక్తులు వచ్చితనకు ఓట్లేసే వారని చెప్పుకొచ్చారు. చింతలమోరిలో తన నివాసానికి సమీపంలో ఉండే పోలింగ్‌బూత్‌లో ఇతరపార్టీల అభ్యర్థులు ఎవరూ పోలింగ్ కేంద్రాల్లో ఉండరని ఒకవేళ ఉన్నా కూడా దొంగ ఓట్ల కోసం ఎవరు అభ్యంతరాలు పెట్టేవారు కాదని, ఆ ఓట్లే తనకు గెలుపునకు కారణం అయ్యేవని అన్నారు. 2019 ఎన్నికల్లో కూడా తన అనుచరులు ఇదేవిధంగా పాల్పడటంతో గెలిచినట్లు పేర్కొనడంతో ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై పలు ప్రసారమాధ్యమాలు విపరీతంగా చర్చలు నిర్వహించడం, వివాదాస్పద వ్యాఖ్యలు వ్యవహారం రోజుకో మలుపు తిరిగింది. దీంతో రాపాక అప్పట్లో కొన్నాళ్లు అజ్ఞాతంలో ఉన్నారు కూడా. మరోపక్క టిడిపి, జనసేన పార్టీలు రాపాక వరప్రసాదరావు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం సఖినేటిపల్లి మండలం కేసవదాసు పాలెంకు చెందిన జనసైనికుడు యెనుమల వెంకటపతి రాజా ఈ మెయిల్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనాకు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు.

**రాపాక ఎన్నికపై విచారణ చేయండి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ శాసనసభ్యుడు రాపాక వరప్రసాద్ ఎన్నికపై విచారణ జరిపి నివేదిక పంపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ ≫7

వార్త


సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు.

-వర్డ్స్ వర్త్

# 'ధరణి' ఇక్కట్లు ఇకనైనా తొలగేనా?

భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇన్నాళ్లయినా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూ యజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారో తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కూడా ధరణిపోర్టల్‌తో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించింది. న్యాయస్థానానికి వచ్చిన పిటిషన్ల ఆధారంగా పరిశీలిస్తే ముఖ్యంగా ఇరవై సమస్యలకుపైగా ఉన్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. వీటికి సంబంధించి జిల్లాకలెక్టర్ల ద్వారా మండలి రెవెన్యూ అధికారుల నుంచి అభిప్రాయాలు తీసుకొని చట్టప్రకారం నాలుగువారాల్లో సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిసిఎల్‌ఏను ఆదేశించారు. ధరణి సమస్యలు పరిష్కారం కొరకు విసిగివేసారిన కొందరు భూ యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. ధరణి సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. కనీసం ఇప్పుడైనా పాలకులు శ్రద్ధతీసుకొని ఈ సమస్యలు పరిష్కారం వైపు అడుగులు వేస్తారని ఆశించవచ్చు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ఈ ధరణిపోర్టల్ సమస్యలవలయంగా మారింది. ఈ విషయాలు గతంలోనే ప్రభుత్వ దృష్టికి వస్తే ఉన్నతాధికారులతో సమీక్షించి క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేశారు. మెదక్‌జిల్లాలో ఒక గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. ఆ చిన్న గ్రామం నుంచి దాదాపు రెండు వందలకుపైగా దరఖాస్తులురాగా పరిశీలించి పరిష్కారం చేస్తామని ఆనాడు హామీ ఇచ్చారు. కానీ వాటిలో కొన్ని ఇప్పటికీ పరిష్కారం కాలేదు. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనంచేసి ఆచరణసాధ్యం అవుతుందా?అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి సాంకేతిక నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అయితే ఎవరు పరిష్కరించాలి. తదితర కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానంలో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిసమయాన్ని వృధా చేసుకోవడమేకాదు ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రైతుబంధులాంటి పథకాలు పొందలేకపోతున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల చట్టం,1346ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు.ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీ చేసింది.ఇన్నిచేసినా కచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారని చెప్పొచ్చు. శాసనసభలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆతర్వాత భూ కమాందుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం.రాజకీయాల అవసరాల కోసం పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్న విమర్శలు ఏనాటినుంచో వినిపిస్తున్నాయి.అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతూనేఉన్నారు.ఏదిఏమైనా ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం ఉపయోగకరంగా కన్పిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు.దీన్ని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు ఉపయోగించుకొని పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. న్యాయస్థానం జోక్యం చేసుకున్న ఈతరుణంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకొని సమస్యలకు పరిష్కారం చూపగలిగితే ధరణిపోర్టల్ చట్టానికి అర్థంపర్థం ఉంటుంది.

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

పువ్వును గాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు గాని, మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్యలేవి?

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సింగ్‌పైచర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మహిళాలోకం విస్తుపోతుంది. నిరసన దీక్షకు నాయకత్వం వహించిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ సంబంధిత అధికారులపై విరుచుకుపడింది.కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వెనుక వేసుకొని రావడం తప్పు పట్టడం జరిగింది. మహిళాలోకం పిడికిలి బిగించి దేశమంతా ఉద్యమాలు చేపట్టక ముందే అతనిపై చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. వేధింపులకు గురి చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు. కమిటీ వేసి విచారించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మగువలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### రయ్..రయ్..రాజకీయం

నిన్నమొన్నటి దాకా గతుకుల రోడ్డులో చెతక్ బండిపోయినట్టు సాగిన రాజకీయం ఇప్పుడు నేషనల్ హైవే మీద జెట్ స్పీడ్‌లో రయ్‌రయ్ మనిఊరుకుతోంది.రాజకీయ సమీకరణాలు బుల్లెట్ ట్రైన్ వేగంతో చాలాతొందరగా మారుతున్నాయి. ఇక తెలంగాణ అసెంబ్లీకి ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. దాంతో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు జనంతో మమేకమయ్యే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే పావులు వేగంగా ఎవరికి వారు కదుపుతున్నారు. మొన్నటివరకు అధికార బిఆర్‌ఎస్‌పార్టీ, కేంద్ర అధికార పార్టీ బిజెపి మధ్యనే పొలిటికల్ ఫైట్ వెరీ టఫ్‌గా ఉంటుందనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉండేది. కాగా ఇటీవల టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య మాటల యుద్ధం చూస్తే ఒకసారి రసవత్తరంగా రాజకీయ ముఖచిత్రం మారింది.

-అంబీర్ శ్రీకాంత్, హైదరాబాద్

### ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు,మెనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చిన పార్టీలు ఖచ్చితంగా అమలుచేయాల్సిన అవసరం ఉంది. ఇచ్చిన హామీలను అధ్యయనం చేయాలి.ఇచ్చిన హామీలు నీటిమూటలు కాకుండా ఉండేలా చూడాలి. ప్రతిపక్షాలు బలంగా తయారవుతున్నాయి. ఈ తరుణంలో ఇచ్చిన హామీలు నెరవేర్చితే ప్రతిపక్షాలకు చెంపపెట్టు అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రచారం కోసమే ఆదేశాలు

గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో పంటనష్టం తీవ్రంగా జరిగింది. ఈ సందర్భంగా నష్టం అంచనా లెక్కలను త్వరగా తయారు చేయమని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అయితే గత మార్చి మాసంలో కూడా అధికవర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టం అంచనాలే ఇంకా పూర్తికాలేదు. ఇచ్చే సాయం అరకొర. అందులో అంతులేని జాప్యం. ముఖ్యమంత్రి నిత్యం అన్నిఅధికార,అనధికార కార్యక్రమాలకుహాజరు కావడం చూస్తున్నాం. నష్టపోయిన రైతులను పరామర్శించకపోవడం వారికి రైతులపైఉన్న ప్రేమకు అద్దంపడుతున్నది.70శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన మన రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పంటలు నష్టపోయిన రైతులు రుణాల ఊబిలో కూరుకుపోయి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతాంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

ప్రజాస్వామ్యానికి గుండెకాయలాంటి రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, విధులు బాధ్యతలు సుమారు 75 సంవత్సరాల ముందే బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరచడం ఆయన ముందు చూపునకు నిదర్శనం. కానీ సామాన్య ప్రజలకు పౌర విధులు, బాధ్యతలపై అవగాహన తక్కువ. అందువల్ల విద్యార్థి దశలో ఇప్పటికే ఉన్న పాఠ్యపుస్తకాలతోపాటుగా వేరుగా తప్పనిసరి ఉత్తీర్ణత పొందేలా రాజ్యాంగం ప్రత్యేక పాఠ్యపుస్తకంగా సిలబస్‌లో పొందుపరచాలి. అంతేగాక స్వచ్ఛంద సంస్థలు, మీడియా, రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### చైన్ స్నాచర్ల ఆగడాలు

రోజురోజుకి చైన్ స్నాచర్ల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఒక టూవీలర్, ఒక మనిషి సహాయం ఉంటే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.కొందరి మహిళల మెడలో గొలుసు లాగే సమయంలో మహిళలు కిందపడి గాయాలపాలవుతున్నారు. కొందరు టూ వీలర్ మీద వచ్చి అడ్రెస్ అడిగినట్టుగా నటించి గొలుసు లాక్కెళ్లిపోతున్నారు. వీరి దుశ్చర్యలు సమీపంలోని సిసికెమెరాల్లో రికార్డుఅవుతున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు లేకపోవడం వల్ల పోలీసులు కూడా వీరిని పట్టుకోలేకపోతున్నారు. మహిళలు బయటకి వెళ్లేటప్పుడు నగలు ధరించకపోవడం మంచిది.

-ఎస్.కె. యాకూబ్ పాషా, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మేనిఫెస్టోలతో ప్రజాస్వామ్యం అపహాస్యం!

ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటు చట్టాల్లో కానీ లేకపోవడం వల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. ఫలితంగా ఇష్టానుసారంగా మేనిఫెస్టోల్లో హామీల వర్షం కురిపిస్తున్నారు. అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తన మేనిఫెస్టోల ద్వారా ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతుంది. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకాని హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో, లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందూ వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాటమార్చడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిదికాదు. కీలకపదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చిన వాడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువని తనను అంతం చేయడానికే వచ్చాడని కులగురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా మాటతప్పనని ప్రాణత్యాగానికి ఆనాడు బలిచక్రవర్తి సిద్ధపడ్డాడు. ఇలా పురాణ ఇతిహాసాల్లో ఎందరో మహానుభావులు ఇచ్చిన మాట కోసం సకలకష్టాలు అనుభవించి చివరకు ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా వెనుకాడలేదు. మారిన కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని అనుకోవడం అత్యాశేకాదు అవివేకం అవుతుందేమో. ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యంపాలవుతుందో అర్థం అవుతుంది. ప్రస్తుతం పొరుగునున్న కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం అధికార కోసం, పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలిగిస్తుంది. ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. చాలా మందినేతలు చేస్తున్న విన్యాసాలు, వ్యవహరిస్తున్న తీరుకు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు.నిత్యం ప్రజలను ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించడం లేదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవని చెప్పొచ్చు. గతంలో ప్రచారం చేసిన నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమం, సేవలు,అలాగే భవిష్యత్తులో చేసే కార్యక్రమాలు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతో హుందాతనం ఉండేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి మొదలుపెడితే శాసనసభ అయినా, పార్లమెంటు అయినా అదే తంతు జరుగుతున్నది. కొందరు బాజాభజంత్రీలతో ఊరేగింపుగా వెళుతున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు అందుకుంటున్నారు. చిరుహోటళ్లకు వెళ్లి తామే తినుబండారాలు తయారు చేస్తున్నారు. ఇంకొందరు చీపురు పట్టుకొని ఊడుస్తున్నారు, ఇలాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించాలనే ఆలోచనతో, ఆశతో ఈ కళలన్నీ ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక అభ్యర్థి ఒక అడుగు ముందుకు వేసి ఓటర్లను ఆకర్షించేందుకు రష్యా అమ్మాయిలతో డ్యాన్సు ప్రదర్శనలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ఏకంగా ఎన్నికల అధికారులకు దరఖాస్తు చేసుకొన్నారు.అంతేకాదు మద్యం ఉచితంగా పంపిణీ చేసేందుకు అనుమతించాలని కూడా ఆ దరఖాస్తులో విన్నవించాడు. ఇదంతా ఒక ఎత్తైతే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక ప్రహసనంగా మారుతున్నాయి. పోటీలు పడి వరాలజల్లులు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవి కాదు,అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోల్లో పొందుపరుస్తున్నారు. జాతీయ పార్టీల నేతలమని చెప్పుకునే పెద్దలు కూడా ఆయా ప్రాంతాల వారిని ఆకట్టుకునేందుకు మేనిఫెస్టోలను కూడా విడదీసి ప్రకటిస్తున్నారు.ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకొనే పార్టీల నేతలు కూడా ఈ పోటీని తట్టుకొని తమ అభ్యర్థులను విజయ పథంవైపు నడిపేందుకు అదేబాటపడుతున్నారు. పోని గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలు ఏమేరకు పట్టించుకున్నారో, వాటిలో ఎంతోమేరకు అమలయ్యాయి? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? తదితర ప్రశ్నలకు జవాబుదొరకదు. ప్రస్తుతం కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో చిన్నాచితక పార్టీల సంగతి అలావుంచితే ప్రధాన పార్టీలు చేస్తున్న వాగ్దానాలు విస్మయం కలిగిస్తున్నాయి. బిజెపి ఎన్నికల ప్రచారం, వ్యూహం అటు ప్రధానమంత్రితోసహా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు నిర్విరామంగా పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుండి ఢిల్లీలోని కాంగ్రెస్ దిగ్గజాలతోపాటు వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెసు పార్టీనేతలు కాలికిబలపం కట్టుకొని ఊరూరా తిరుగుతున్నారని చెప్పొచ్చు.ఈ ఆరాటపోరాటంలో ఏమి హామీలిస్తున్నారో, అవి ఎంతవరకు అమలు చేయగలుగుతారో ఆలోచించడం లేదు.అసలు మేనిఫెస్టోల తయారీకే పెద్దఎత్తున కసరత్తు చేశారు. సమగ్ర కర్ణాటకకు భాజాపా భరోసాఅనే నినాదంతోఅన్నం,అక్షరం, అభయం, అభివృద్ధి, ఆరోగ్యం, ఆదాయం వంటి కార్యక్రమాలను బిజెపి ఎన్నికల ప్రణాళికలో చేర్చింది. బెంగళూరు,కేంద్ర కర్ణాటక, కరావళి, ఇత్తూర్, కళ్యాణ్ కర్ణాటకతోపాటు పాత మైసూర్‌లలో ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించారు. మూడు పండుగలకు మూడు ఉచిత సిలిండర్లు, అటల్ ఆహార్ కేంద్రాలు, రోజూ అరలీటరు పాలను అందిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఇక కాంగ్రెస్ ఐదు గ్యారంటీపథకాలతో పేదలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. 'కాంగ్రెస్ వస్తుంది ప్రగతిని తెస్తుంది' అనే నినాదంతో రూపొందించిన ప్రణాళికలో ప్రతినెలా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, నిరుద్యోగులకు రూ.4500ఇచ్చే యువనిధి, ప్రతినెలా పదికిలోల ఉచిత బియ్యం అందించే అన్నభాగ్య, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఇక జనతామిత్ర, పంచరత్నయోజన, జనతాజలధారీ వంటి కార్యక్రమాలతో జెడిఎస్ ప్రణాళికను రూ పొందించింది. ఇలా బిజెపియే కాదు ప్రధాన పార్టీలు ఓటర్లలో ఎన్నోఆశలు కల్పిస్తున్నాయి. విజయమే లక్ష్యంగా ఏ హామీ ఇవ్వడానికి అయినా వెనుకాడడం లేదు. ముందూవెనుక ఆలోచించకుండా వాగ్దానాలు చేయడం గతంలో కూడాఉండేది.గతంలో ఒకసారి ఒక నాయకుడు ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నవాగుపై వంతెనను నిర్మించాలనే గ్రామస్తుల కోరికను వెంటనే అంగీకరించారట. యేడాదిలోపలే వాగుపైవంతెననిర్మాణం చేయిస్తానని ప్రకటిస్తూ మాటనిలబెట్టుకోకపోతే ఆ గ్రామానికే రానని సభాముఖంగా ప్రకటించారు. మరుసటిరోజు అదే ప్రాంతంలో మరొక గ్రామానికివెళ్లి వారు అడగకుండానే మీకూ వంతెన కట్టిస్తానని సభాముఖంగా ప్రకటించారు.ఆయన హామీలు విన్న ఆ గ్రామస్తులు విస్తుపోయారు.మా గ్రామానికి ఏవైపుకూడా వాగులేనే లేదు,మాకు వంతెనలు ఎందుకు? ఎక్కడ కడతారని ప్రశ్నించారు. అయినా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వాగులేకపోతే ఏమిటి వాగును తెప్పించి మరీ దానిపై వంతెనను నిర్మిస్తామని వెల్లడించారు.ఇప్పటికీ అలాంటి నేతలు ఉన్నారని చెప్పొచ్చు. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నింటిని ఐదేళ్లల్లో పూర్తి చేయాలంటే ఎంతవ్యయం అవుతుందో ఆర్థిక నిపుణుల అంచనాకే అందడంలేదు. ఆ డబ్బు ఎలాసేకరిస్తారు?ఎలా ఖర్చు చేస్తారు?పర్యవేక్షణకు అవసరమైనసిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. వాగ్దానాల సంగతి అలావుంచితే కనీసం పార్టీలు అధికారికంగా ప్రకటిస్తున్న మేనిఫెస్టోల్లోని అంశాలకు చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఈ మేనిఫెస్టోలకు జవాబుదారీతనం లేకపోవడం వల్లనే రాజకీయ నేతలు ఇష్టానుసారంగా వాగ్దానాలు,మేనిఫెస్టోలో అంశాలు పొందుపరుస్తున్నారు. ఈఅంశాలను చట్టపరిధిలోకి తీసుకురావాల్సిన అవసరంఉంది. ప్రస్తుతంఎలాంటి చట్టబద్ధత లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికను కచ్చితంగా నెరవేర్చేలా చూడాలని గతంలో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోల్లో ప్రకటించి ఆ మేరకు నెరవేర్చాలనే అంశం గురించి పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానాల పరిధిలో లేదని తేల్చిచెప్పింది. ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చినహామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటు చట్టాల్లోకానీ లేకపోవడం వల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. ఫలితంగా ఇష్టానుసారంగా మేనిఫెస్టోల్లో హామీల వర్షంకురిపిస్తున్నారు. అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తన మేనిఫెస్టోల ద్వారా ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతుంది. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకాని హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో, లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

ఒక్క మాట

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగుచేస్తూ కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒకరకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువుల పట్ల జాలి,పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమైన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశువైద్యుడి దగ్గరికి తీసుకెళ్లడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ పరిమితులు దాటరాదు. కానీ వాటిని అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్ని చోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలుకోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్టనష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు అవసరాలకు జంతువులను ఉపయోగించు



కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా కానీ, నిర్లక్ష్యంగా కానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబరు 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11(1) నుండి (ఓ) ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతురవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షన్ 428, 429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువుల పట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియచేయడం అవసరం, అనివార్యం. ●

# ప్రపంచ ఆహార సంక్షోభాన్ని నియంత్రించేదెలా?

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదులు సృష్టించిన సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వలన సంపద కేంద్రీకరణ పెరిగి ధనిక, పేద వ్యత్యాసాలు తీవ్రరూపం దాల్చింది. వెనుకబడిన దేశాల్లోని పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకోసం ఆహార పంటలను నియంత్రించడం వలన ఆహార ధాన్యాల కొరత ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో వాటి ధరలు పెరగడం వలన పేదలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఆహారం కోసం ప్రజలు అత్యధికంగా ఉపయోగించేది బియ్యం. వ్యవసాయ కార్పొరేట్ల సంస్థలపరం కావటం వలన ఆహార ధాన్యం ఉత్పత్తులు తగ్గి బియ్యం కొరత ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్నది. ఈ సంవత్సరం బియ్యం కొరత తీవ్రరూపం దాల్చనుందని అనేక సంస్థలు తెలుపుతున్నాయి. గడచిన 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రపంచ మార్కెట్లో బియ్యం తగ్గుదల ఏర్పడుతుందని ఫిచ్ సొల్యూషన్స్ సంస్థ పేర్కొంది. 2003-04 సంవత్సరంలో 18.6 మిలియన్ టన్నుల బియ్యం కొరత ఏర్పడగా 2022-23లో 8.6 మిలియన్ టన్నుల లోటు నమోదు కానున్నది. బియ్యం కొరత వలన డిమాండ్‌పెరిగి ధర ఆకాశాన్ని అంటుతుంది. ఫలితంగా ఆసియా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022 ఫిబ్రవరి నాటికి సంవత్సరానికి ఆహార పంటల ధరలు 20శాతం పెరిగాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికానున్నారు. ప్రపంచం మొత్తం మీద చూస్తే 90 శాతం బియ్యాన్ని ఈ ప్రాంత ప్రజలే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పదేళ్లలో ఎన్నడూలేని విధంగా బియ్యం ధరలు పెరిగాయని ఫిచ్ సొల్యూషన్‌కి చెందిన ఛార్లెస్ హార్ట్ అనే కమోడిటీ ఎక్స్‌పర్ట్ చెప్పారు. ఇవే ధరలు వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతాయని ఈ సంస్థ రూపొందించిన కంట్రీ రిస్క్ అండ్ ఇండస్ట్రీ రీసెర్చ్ రిపోర్టు హెచ్చరిక చేసింది. చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా,యూరప్ ఉత్పత్తి కూడా తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యంఉత్పత్తి తగ్గడానికి ఒక కారణం. చైనాతోపాటు ఫ్రాన్స్,జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్లలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారతదేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యంకాగా, 2022లో



231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది. 35.46 లక్షల హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది.ప్రపంచంలో ఆకలికేకలపై ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ 2022 నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 8.28 కోట్ల ప్రజలు ఆకలితో నిద్రపోతున్నారు. 45 దేశాల్లో 50 లక్షల మంది కరవుతో కొట్టుమిట్టాడుతున్నారు.ఆహార కొరత ఎదుర్కొంటున్న జనాభా గత మూడు సంవత్సరాలలో 34 కోట్ల 50 లక్షలకు చేరుకుంది. మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా దేశాల్లో ఆహార భద్రత తీవ్ర సమస్యగా మారింది.ప్రపంచవ్యాప్తంగా 2022 చివరి నాటికి మరిన్ని కరవులు సంభవిస్తాయని తెలిపింది. 2023లో ఆకలి కేకలు మరింత భయానకంగా ఉండవచ్చని ప్రపంచ ఫుడ్ ప్రోగ్రామ్ నివేదిక హెచ్చరిక చేసింది. భారతదేశంలో 40 లక్షల ఎకరాల సాగుభూమి ఉంది. దేశ ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాల ఉత్పత్తిని రైతులు పండిస్తున్నారు. గోదాముల్లో ఆహార ధాన్యాలకు కొదవలేదు. కరోనాకాలంలో గోదాముల్లోని బియ్యం కొంతమేర ఉపయోగపడ్డాయి. మోడీ ప్రభుత్వం ఆహార కొరతను పరిగణనలోకి తీసుకోకుండా వరి పంటను నియంత్రించి ఉత్పత్తులు ఆపాలని చూస్తున్నది. పాలకుల విధానాల ఫలితంగా దేశంలో ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ సంస్థ, ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా ప్రకటించిన నివేదికలో 2018-21 మధ్యకాలంలో భారత్‌లో 56 కోట్ల మంది తీవ్ర ఆకలి కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సురక్షిత ఆహారంలేని వారిలో 37 శాతం భారత్‌లోనే ఉన్నారని ఆ నివేదిక పొందుపర్చింది. నేటికీ తిండి లేక ఎక్కడబడితే అక్కడ అడుకుంటున్నారు. ప్రతిరోజూ 20 కోట్ల మంది ఆకలితో జీవిస్తున్నారని జాతీయ ఆరోగ్యసంస్థ నివేదిక పేర్కొంది. పోషకాహార లోపంతో ప్రతి సంవత్సరం మూడు లక్షల మంది బాలలు మరణిస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాల పిల్లల ఎదుగుదల లోపంలో 20శాతంతో భారత్ ముందువరసలో ఉంది. 2025 కల్లా పౌష్టికాహార లోపాన్ని రూపుమాపాలని, 2030 నాటికల్లా జీరో అంగర్ ప్రపంచంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయం ఊహాలోకంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పేదరికం పెరుగుతూ, కొద్దిమంది వ్యక్తులు బడా కుబేరులుగా ఉండి, వర్గ వ్యత్యాసాలు తీవ్రమవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి చెప్పింది జరగాలంటే ప్రపంచంలోని సంపదలు,సమాజపరం చేయడంతోపాటు కుబేరుల వద్దఉన్న ఆస్తులను, బడా భూస్వాములు, కార్పొరేట్ల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని గ్రామీణ, పట్టణ పేదలకు పంపిణీ చేయాలి. ఐక్యరాజ్య సమితి ఈపని చేయలేదు. చేయదు. దానికి ఆ శక్తి లేదు. అందువలన ఐక్యరాజ్యసమితి మాటలు నీటి మూటలుగానే ఉంటాయి. ●

# కొడుకు ప్రమాణ స్వీకారానికి మాజీ ప్రధాని డేట్ ఫిక్స్

**బెంగళూరు, మే 5:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధిస్తుందో చెప్పడం సాధ్యం కావడంలేదని కొందరు రాజకీయ నాయకులు అంటున్నారు. అయితే తన కుమారుడు హెచ్ డి. కుమారస్వామి కర్ణాటకకు మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ఆయన ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనే డేట్ కూడా చెప్పిన మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ అందరికి షాక్ ఇచ్చారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో జెడిఎస్ పార్టీ తరపున మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ మాజీ సిఎం కుమారస్వామి పలు నియోజక వర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. జెడిఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని హాసన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ సంచలన వ్యాఖ్యలు చేశారు. మే 10వ తేదీన మన జెడిఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేస్తారని, 13వ తేదీ ఎన్నికల ఫలితాలు వస్తాయని, తర్వాత కర్ణాటకలో మన పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ప్రధాని దేవేగౌడ అన్నారు. మే 18వ తేదీన మీ కుమారన్న (హెచ్‌డి. కుమారస్వామి) కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ బాంబు పేల్చారు. మేము ఇప్పటికే బిజెపి హైకమాండ్‌తో అలాగే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌తో టచ్‌లో ఉన్నామని, త్వరలో కర్ణాటకలో అద్భుతం జరగబోతున్నదని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ అన్నారు. కర్ణాటకలో బిజెపి, కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ రాదని పలు సర్వేలు చెప్పడంతో ఆ రాష్ట్రంలో మేమే కింగ్ మేకర్లు అని జెడిఎస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు. కర్ణాటకకు తానే ముఖ్యమంత్రి అవుతానని రెండు రోజుల క్రితం మాజీ సిఎం కుమారస్వామి బహిరంగ సభలో ధీమా వ్యక్తం చేశారు. ఇంతకుముందు కూడా ఇలాగే లక్కీఛాన్స్‌తో కుమారస్వామి సిఎం అయ్యారు. అయితే ఒక అడుగు ముందుకు వేసిన మాజీ ప్రధాని హెచ్‌డి. దేవేగౌడ ఆయన కుమారుడు హెచ్‌డి. కుమారస్వామి ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనిడేట్ కూడా ఫిక్స్ చేయడం ఇప్పుడు కర్ణాటకలో హాట్ టాపిక్ అయింది.





# బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 5:** ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌లోజరిగే బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా హాజరు కాబోతున్నారు. భారత్‌ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవం సందర్భంగా మోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానానికి స్పందించారు. జులై14వ తేదీ ప్యారిస్‌లో జరిగే బ్యాసిల్లీ పేరేడ్‌కు విశిష్ట అతిథిగా రావాలని ఫ్రాన్స్ కోరింది. ఫ్రెంచ్ సాయుధ బలగాలతోపాటే భారత్ సాయుధ బలగాల కంటింజెంట్ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొంటుంది. భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య వ్యూహాత్మక, సాంస్కృతిక, శాస్త్రీయ విద్యాపరమైన ఆర్థిక పరస్పర సహకారం కోసం మరోసారి అగ్రనేత లభేటీ ఉంటుందని తెలుస్తోంది. ప్రధానిమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్‌లు జి7 సదస్సు సందర్భంగా హీరోషిమాలో సమావేశం కానున్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు మ్యాక్రాన్‌కూడా జి20 నేతల సదస్సుకు హాజరయ్యేందుకు భారత్‌కు రానున్నారు. ఇండోపసిఫిక్‌ప్రాంతంలోను, యూరోప్ దేశాల్లో భారత్ ఫ్రాన్స్ రెండుదేశాలు సుస్థిర శాంతిభద్రతలకోసం సమిష్టికృషిచేస్తాయని ఈసందర్భంగా ఇరుదేశాలప్రతినిధులు వెల్లడించారు. వాతావరణ మార్పులు, బయోడైవర్సిటీ నష్టాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై చర్చలుజరుగుతాయని చెప్పారు. ఫ్రాన్స్‌లో బాసిల్టీడే వేడుకలు అత్యంత ప్రధానమైవని. అంతేకాకుండా ఫ్రెంచ్ జాతీయ దినోత్సవంగా భావిస్తారు. 1789 జులై 14వ తేదీ ఫ్రెంచ్ విప్లవంలో అత్యంత కీలకమైన రోజు కావడంతో 14వ తేదీని బాసిల్లిడేగా పరిగణిస్తారు. 1790లో ఫ్రెంచ్‌ప్రజల సమైక్యతకు గుర్తుగా బాసిల్లీ డేను పాటిస్తారు. యూరోప్‌లో అత్యంత పురాతనమైన మిలిటరీ పేరేడ్‌గా బాసిల్లీడేను భావిస్తారు.

# గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్రచికిత్స

## బోస్టన్ వైద్యుల అరుదైన అద్భుత ఘనత

**న్యూయార్క్, మే 5:** వైద్యశాస్త్రంలో మరో అద్భుత ఘట్టం వెలుగులోకి వచ్చింది. గర్భస్థ శిశువుకి అమెరికా వైద్యులు బ్రెయిన్ సర్జరీ విజయవంతంగా పూర్తిచేసారు. తల్లి గర్భంలో ఉండగానే శిశువుకు బ్రెయిన్ సర్జరీ నిర్వహించడంప్రపంచంలో ఇదే తొలిసారి అని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక వెల్లడించింది. గర్భస్థ శిశువులో మెదడులో రక్తనాళాల అసాధారణ స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన వైద్యులు శస్త్ర చికిత్సద్వారా సరిచేసారు. బోస్టన్‌లోని బ్రిగమ్ అండ్ ఉమెన్ ఆసుపత్రి బోస్టన్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌నిర్వహించారు. అరుదైన మెదడుపరిస్థితిని వీనస్ ఆఫ్ గాలెన్ డిజెబులిలీగా పరిగణిస్తున్నారు. మెదడునుంచి గుండెకు రక్తాన్ని సరఫరాచేసే రక్తనాళం సరిగా అభివృద్ధి చెందనపుడు ఈపరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా అధికమొత్తంలో సిరలు, గుండెపై రక్తం ఒత్తిడితెచ్చి అనారోగ్యసమస్యలకు దారితీయవచ్చని నివేదించింది. ఈ సమస్య కారణంగా పుట్టిన తర్వాత శిశువు భయంకరమైన మెదడుగాయాలు గుండె వైఫల్యం వంటి రెండు పెద్ద సమస్యలు ఎదుర్కొంటారని, బోస్టన్ చిల్డ్రన్ ఆసుపత్రి రేడియాలజిస్ట్ డారెన్ ఓర్బాచ్ తెలిపారు. శిశువులు పటిట్టిన తర్వాత రక్తనాళాల్లోప్రవాహాన్ని తగ్గించే చిన్న కాయిల్స్ చొప్పించడానికి కాథెటర్‌ను ఉపయోగిస్తారని ఇది చాలా ఎక్కువ సమయం తీసుకుంటుందని తెలిపారు. మొత్తంశిశువుల్లో 50 నుంచి 60శాతంమంది వెంటనే అనారోగ్యం పాలవుతారు. మరణాల రేటు కూడా సుమారు 40శాతానికిపైగా ఉంటుంది. బతికున్న శిశువుల్లో సగం మంది తీవ్రమైన నరాలు, మెదడు సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారని వైద్యులు వెల్లడించారు. అల్ట్రాస్కానింగ్‌లోనే బిడ్డ మెదడులో అరుదైన రక్తనాళ అసాధారణత ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం శిశువు గుండె ఒత్తిడిని ఎదుర్కొని ప్రమాదకరంగా ఉందని, కాబట్టి గర్భం దాల్చిన 34 వారాల్లో శస్త్రచికిత్సనిర్వహించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. గర్భాశయంలో ఉన్నపుడే అల్ట్రాసౌండ్ గైడెన్స్, అమ్నియోసెంటిసిస్‌కోసం ఉపయోగించే సూది, చిన్న కాయిల్స్‌ని ఉపయోగించి రక్తనాళాల్లో అసాధారణ ప్రవాహాన్ని నిలువరించి వైకల్యం సరిదిద్దారు.



# జెలెన్‌స్కీని మట్టుబెట్టడమే ముందున్న లక్ష్యం!

## క్రెమ్లిన్ దాడి అనంతరం భద్రతామండలి డిప్యూటీ హెచ్చరిక

**మాస్కో, మే 5:** తమ దేశ అధ్యక్షభవని క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడిచేసి తమ అధినేత వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేయడానికి ఉక్రెయిన్ కుట్రలుచేసిందని ఆరోపిస్తున్న రష్యా ఇపుడు ఏకంగా తన ధృఢనిర్ణయాన్ని ప్రకటించింది. జెలెన్‌స్కీ, ఆదేశ సేనలను మట్టుబెట్టడమే తమ ప్రధాన లక్ష్యంగా రష్యా భద్రతా మండలి డిప్యూటి చీఫ్ మెద్వెదేవ్ ప్రకటించారు. ప్రస్తుతంభద్రతా కారణాల రీత్యా అధ్యక్షుడు పుతిన్‌ను బంకర్‌లోకి తరలించారు. రెండోరోజు కూడా పుతిన్ బంకర్‌నుంచే కార్యకలాపాలు సాగించారు. ఈ దాడితో తమకు ఉఎలాంటి సంబంధం లేదని ఉక్రెయిన్‌చెపుతున్నా రష్యా మాత్రం తీవ్రంగాపరిగణిస్తోంది. రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై రెండు ఉక్రెయిన్‌డ్రోన్‌లు దాడికి దిగాయని, ఎలాంటినష్టం లేకుండా తమ సైన్యం ఈ రెండింటినీ కూల్చివేసిందని చెప్పారు. ఇది పుతిన్ హత్యకు జరిగిన ప్రయత్నంగా మాస్కో ఆరోపిస్తోంది. ఈక్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ, ఆతడి బలగాలను భౌతికంగా మట్టుబెట్టడం మినహా తమకు మరోదారిలేదని ఒకవేళ ఆయన లొంగిపోతానన్నా వదిలి పెట్టేదిలేని దిమిత్రి మెద్వెదేవ్ పేర్కొన్నారు. దాడి లక్ష్యాలను అమెరికా ఎంపిక చేస్తుందని, వాటిని ఉక్రెయిన్ అమలు చేస్తోందని చెప్పారు. వీటిగురించి రష్యాకు తెలుసునని వాషింగ్టన్ గ్రహించాలన్నారు. వీటి కి ప్రతీకారం తీర్చుకునే హక్కు మాకుందని, బేషరతుగా లొంగిపోయే పత్రంపై జెలెన్‌స్కీ సంతకంచేస్తానన్నా అంగీకరించేదిలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ స్పష్టంచేసారు. ఉక్రెయిన్‌ప్రభుత్వాన్ని ఉగ్రవాద ఇస్లామిక్‌రాజ్యంతో పోల్చారు. ఆదేశాన్ని నాశనంచేసే ఆయుధాలను ఉపయోగించాలని రష్యా దిగువసభ ఛైర్మన్ వ్యచెస్లావ్ వొలొదిన్ డిమాండ్‌చేసారు. కాగా ఏడాది దాటినప్పటికీ ఉక్రెయిన్‌పై యుద్ధం రూపు రేఖలు మారుతోంది. క్రిమియాలోని రష్యా ఆయిల్ గోదాములపై ఉక్రెయిన్ డ్రోన్లు దాడులుచేసాయి. డ్రోన్‌దాడి తర్వాత రష్యా మంత్రి మాట్లాడుతూ పుతిన్‌ను మట్టుబెట్టేందుకు ఉక్రెయిన్ చేసిన యత్నం అధ్యక్షుడిపై చేసిన హత్యాయత్నం అని రష్యా సమాజం పైనా తీవ్రమైన దాడి అని పేర్కొన్నారు. విద్యుత్‌సరఫరా నిలిపివేత, మౌలిక వనరుల విధ్వంసం, క్రెమ్లిన్‌పై దాడి, రాజకీయ నేతల హత్యయ్నాతలు, రైళ్లలో విధ్వంసక చర్యలు, క్రిమియా వంతెన, గ్యాస్ పైపులైన్ల పేలుళ్లు క్యీవ్‌పాలన ఉగ్రవాద కార్యకలాపాలకు రుజువులని దిగువ సభ పక్షనేత వ్లాదిమిర్ వాసిలీవ్ విమర్శలుచేసారు.



# మన్‌కీబాత్ వీక్షించలేదని విద్యార్థులకు రూ.100 జరిమానా

## డెహ్రాడూన్‌లోని పాఠశాల యాజమాన్యం నిర్వాకం

**డెహ్రాడూన్, మే 5:** ప్రధాని నిర్వహించిన మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను చూడలేదని రాష్ట్రరాజధాని నగరంలోని ఒక పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి వంద రూపాయలు చొప్పున జరిమానా వసూలుచేసింది. ఇందుకు సంబంధించి మేనేజ్‌మెంట్ స్కూలు వాట్సాప్‌గ్రూప్‌లో ఆదేశాలు జారీచేసి విద్యార్థుల నుంచి వందరూపాయలుచొప్పున జరిమానా వసూలుచేయాలని ఆదేశించింది. జాతీయ తల్లితండ్రులు,విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్‌ఖాన్ ఇందుకు సంబంధించి డెహ్రాడూన్ ప్రధాన విద్యాశాఖాధికారికి లేఖరాసి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వెనువెంటనే విద్యాశాఖ స్కూలు యాజమాన్యానికి నోటీసులు జారీచేసి మూడురోజుల్లో జవాబివ్వాలని ఆదేశించింది. డెహ్రాడూన్‌లోని జిఆర్‌డి నిరంజన్‌పూర్ అకడామీ సంస్థలు తమ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మన్‌కీబాత్ చూడనందుకు గాను వందరూపాయలు చొప్పున జరిమానా చెల్లించాలని లేదా ఆరోజు పాఠశాలకు రాలేని విద్యార్థులు మెడికల్ సర్టిఫికేట్ అయినా అందచేయాలని ఆదేశాలు జారీచేసింది. వీటిపై విద్యార్థుల తల్లితండ్రులు సీరియస్ అయ్యారు. ఈ ఉత్తర్వుల స్క్రీన్‌షాట్లను కూడా సర్క్యులేట్‌చేసారు. విద్యాశాఖ స్పందిస్తూ మూడు రోజుల్లోపు స్పందించనిపక్షంలో ఈ వసూలుచేసిన సొమ్ముస్కూలుకోసమేనని భావిస్తామని, తర్వాత శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రధాని ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. వీటిపై కేంద్రం, రాష్ట్రాలుకూడా అనేక కార్యక్రమాలు నిర్వహించాయి.

# టిల్లు హత్యజరుగుతుంటే చోద్యం చూసిన పోలీసులు

## జైలు సిసిటివి ఫుటేజిల్లో కనిపించిన దృశ్యాలు

**న్యూఢిల్లీ,మే 5:** ఢిల్లీలోని తీహార్‌జైలులో అత్యంత భద్రతకలిగిన సెల్‌లోనే గ్యాంగ్‌స్టర్ టిల్లు తేజ్‌పురియాను హతమార్చినతీరు చూస్తే ఒళ్లు గగుర్పొడిచేదిగా ఉంది. మృతుడి శరీరంపై వందకుపైగా కత్తిగాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ సంఘటన జరుగుతున్నంతసేపూ జైలు పోలీసులు అక్కడే ఉండి చోద్యం చూసినట్లు సిసిటివి ఫుటేజిలో స్పష్టం అయింది. ఇపుడు వైరల్ అవుతున్న సిసిటివి ఫుటేజిని చూస్తే జైలు అధికారులు, సిబ్బంది ప్రోత్సాహంతోనే టిల్లు హత్యజరిగిందన్న అనుమానాలు వెల్లువెత్తాయి. అయితే గ్యాంగ్‌స్టర్‌పైనా హత్యకేసులుండటంతో వైరివర్గాలపోరులోనే హతమయ్యాడని బావించేవిధంగా పోలీసులు వ్యూహం పన్ని హతమార్చినట్లు టిల్లు గ్యాంగ్ వర్గీయులు, కుటుంబీకులు పేర్కొంటున్నారు. పై అంతస్తులోని సెల్‌నుంచి కిందికి దిగేందుకు గోగిగ్యాంగ్ సభ్యులు దుప్పట్లను తాడుగాచేసుకుని కిందికివచ్చి టిల్లు ఉంటున్న సెల్‌లోనికి ప్రవేశించి ఆతడిపై దాడికి దిగారు. ముందు ఇద్దరువెళ్లి ఆతడిని పదేపదే కొట్టుకుంటూ మారణాయుధాలతో దాడులుచేస్తూ బయటికి ఈడ్చుకుని వచ్చినట్లు సమాచారం. నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలతో ఉన్న టిల్లును బయటికి ఈడ్చుకుంటూ వచ్చారు. అక్కడ పడేసి ఆతడిపై సుమారు 90కిపైగా కత్తిపోట్లు పొడిచారని పోలీసులు గుర్తించారు. తలపైనా, వెనుకభాగం, భుజాలు, మెడప్రాంతాల్లోనే ఈ కత్తిపోట్లు ఉన్నాయి. హత్యసమయంలో టిల్లు తన ముఖాన్ని కప్పుకునేందుకు ప్రయత్నిస్తే హంతకులు ఆతనిపై లంఘించి సెల్‌నుంచి బయటికి ఈడ్చుకువచ్చి మరీ చంపారని తెలుస్తోంది. ఏదో అడ్డుకున్నామన్న చందంగాపోలీసులు వ్యవహరించి ఆపై గ్యాంగ్‌స్టర్లు పైకి లంఘించడంతో వెనక్కి తగ్గారు. తీహార్‌జైలులో ఉదయం 6.15 గంటలకు ఈ హత్యజరిగింది. హత్యలో మొత్తం ఆరుగురు పాల్గొన్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. 2021లో రోహిణి కోర్టులోనే ఒక కేసు విచారణకు హాజరయిన జితేందర్‌గోగిని న్యాయవాదుల యూనిఫాంలో వచ్చి కాల్చి చంపారు. అందులో తాజ్‌పూరియా ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. అయితే ఈ హత్యజరిగిన సమయంలో అక్కడ నియమితులయిన సిబ్బంది తమిళనాడు స్పెషల్ పోలీస్‌ఫోర్స్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. తీహార్‌జైలులో నెలరోజుల్లోనే మరో గ్యాంగ్‌స్టర్ హత్య జరిగింది. అంతకుముందు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు ప్రిన్స్ తెవాటియాను ప్రత్యర్థి గ్యాంగ్ జైలులోనే మట్టుబెట్టింది. బిష్ణోయి సిద్ధూమూసేవాలాను హత్యచేసిన కేసులో నిందితుడుగా ఉన్నాడు.




# రాహుల్‌కు శిక్ష విధించిన జడ్జి సహా 68మంది పదోన్నతిపై సుప్రీంకోర్టులో సవాల్..

**న్యూఢిల్లీ, మే 5:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని ఇటీవల సూరత్ కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి హరీశ్ హస్‌ముఖ్ బాయివర్మ..రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇటీవల హెచ్‌హెచ్ వర్మసహా మొత్తం 68మంది న్యాయమూర్తులకు జిల్లా జడ్జి హోదా కల్పించారు. వీరి పదోన్నతిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సీనియర్ జడ్జి కేడర్‌కు చెందిన ఇద్దరు అధికారులు ఈ పదోన్నతులను సవాల్ చేశారు. మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కాకుండా.. సీనియారిటీ కమ్ మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గుజరాత్ హైకోర్టు జారీ చేసిన సెలెక్షన్ జాబితాను, వారిని నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌నూ రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. జ్యుడిషియల్ అధికారుల నియామకానికి సంబంధించి మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కొత్త జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై మే 8న విచారణ చేపట్టనున్నది.



# సెర్బియాలో మరోసారి కాల్పుల కలకలం - 8 మంది మృతి

**బెల్‌గ్రేడ్, మే 5:** సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. మ్లాడెనొవాక్ సమీపంలో గురువారం ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధానిలో కాల్పులు జరగడం వారంలో ఇది రెండోసారి. రెండు రోజుల క్రితం ఓ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాల్పులు మరువక ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో బెల్‌గ్రాడ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మ్లాడెనొవాక్‌సమీనంలో ఓ యువకుడు (21) కదులుతున్న కారులోంచి తుపాకీతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. దీంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# రష్యా ప్రతినిధితో ఉక్రెయిన్ ఎంపి గొడవ

**అంకారా, మే 5:** తమ స్థాయి, స్థానం మరిచి రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులు అంతర్జాతీయ వేదికపై గొడవకు దిగారు. రష్యా ప్రతినిధి కవ్వింపు చర్యలతో ఆగ్రహానికి గురైన ఉక్రెయిన్ ఎంపీ ఆయనపై దాడికి దిగారు. ఈ ఘర్షణ టర్కీ రాజధానిలో చోటు చేసుకుంది. ప్రస్తుతం ఈ ఘటన దృశ్యాలు వైరల్‌గా మారాయి. గత 14 నెలలుగా ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో మొదటిసారి అంకారాలో 'బ్లాక్ సీ ఎకనామిక్ కమ్యూనిటీ' 61వ సమావేశం జరుగుతోంది. ఈ వేదికగా ఉక్రెయిన్ ఎంపీ ఒకరు తన దేశ జెండాను ప్రదర్శిస్తూ ఉన్నారు. అదే సమయంలో రష్యా ప్రతినిధి ఒకరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఆ జెండాలను లాక్కొని దూరంగా వెళ్లబోయారు దీంతో ఆగ్రహానికి గురైన ఎంపీ, ఆ రష్యా వ్యక్తిపై వేగంగా దూసుకెళ్లి, దాడి చేశారు. ఆ తర్వాత తన జెండాలను వెనక్కి తీసుకున్నారు. ఈ ఆకస్మిక చర్యతో అక్కడున్నవారు ఒక్క క్షణం అవాక్కయ్యారు. ఆ తర్వాత ఇద్దరిని విడదీశారు. ఉక్రెయిన్‌కు చెందిన ఓ మీడియా సంస్థ ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు ఛాయలు కనిపించకపోగా, రోజురోజుకూ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. రష్యా అధ్యక్ష కార్యాలయమైన క్రెమ్లిన్‌పై రెండు డ్రోన్లు దాడికి యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. ఈ ఘటన నేపథ్యంలో ఉక్రెయిన్‌పై రష్యా తీవ్రంగా మండిపడుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని చంపడం మినహా మరో మార్గంలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఉక్రెయిన్ ఈ దాడికి తాము కారణం కాదని వెల్లడించింది.



# రెజ్లర్ల డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తాం

## ముందు ఢిల్లీ పోలీస్ దర్యాప్తు పూర్తి కానీయండి

## దీక్షలు విరమించాలని కోరిన కేంద్ర క్రీడల మంత్రి

**న్యూఢిల్లీ, మే 5:** దేశరాజధానిలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్ల డిమాండ్లన్నింటినీ పరిశీలించామని, వాటన్నింటిని కూడా పరిష్కరిస్తామని కేంద్ర క్రీడాసమాచారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు. ఢిల్లీపోలీసులు నిష్పాక్షిక దర్యాప్తుచేసిన తర్వాత వాటన్నింటినీ పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికైనా క్రీడాకారులు అందరూ కూడా దీక్షలు విరమించి ఆటపై దృష్టిపెట్టాలని ఆయన కోరారు. కోర్టుసైతం ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేసిందని, నిష్పాక్షిక దర్యాప్తును పూర్తిచేసేందుకు అవకాశం ఇవ్వాలని మంత్రి సూచించారు. ఢిల్లీపోలీసులు దర్యాప్తుపరంగా పాలనుంచి పాలు, నీళ్లనుంచి నీళ్లు తీయగలరని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసారు. గతనెల 23వ తేదీనుంచి క్రీడాకారులు రెజ్ల ర్లు జంతర్ మంతర్‌వద్ద నిర సన దీక్షలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ మహిళా అథ్లెట్లపట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని వీరు ఆరోప ణలుచేసారు. ఒకదశలో సుప్రీం కోర్టునుసైతం ఆశ్రయించారు. కోర్టుసైతం నిష్పాక్షిక దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ ఎంపి అయిన బ్రిజ్‌భూషణ్‌శరణ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. కనీసం ఏడుగురు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలను ఆయన ఎదుర్కొంటున్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 3602, మృతులు 27

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,64,289

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3602 కేసులు నమోదయ్యాయి. మృతి 27 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,64,289కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,99,415మంది కోలుకోగా 33,232 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,642చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మంణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,867కి చేరగా, 80, 15,860మంది వరకు కోలుకున్నారు. 1,48,532మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,98,928కి చేరింది.అందులో 68,18,928 మంది కోలుకున్నారు. 71,861 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,958కి చేరింది. అందులో 40,45,771మంది కోలు కున్నారు. 40,351 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 68.76 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.69 లక్షలకు చేరుకున్న మహమ్మారి మృతులు

**జెనీవా, మే 5:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్నవైరస్‌కేసులతోప్రజలు మరింత భయాందోళనలకు లోనవుతున్నారు. శుక్రవారం నాటికిప్రపంచదేశాల్లో మొత్తం 68.76 కోట్లమందికి కరోనా బాధితులుపెరిగారు. వారిలో 68.69 లక్షలమందిచనిపోయారు. మరో 39,225 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.89 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.53 లక్షలమందిచనిపోయారు. మరో 6359 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లమందివరకూ నమోదుకాగా మరో 21.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లమందికిపైగ ఆబాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 12.21 కోట్లకుపైగా ఉంటే మరో 25.89 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో 21.67 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,682 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది వైరస్‌బారినపడి 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా ఉంటే మరో 7,96,509 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,7831 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,856 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,640 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెల్లడించాయి.


# జెట్ ఎయిర్‌వేస్ సిఇఒ ఇంటిపై సిబిఐ దాడులు

**న్యూఢిల్లీ మే 5:** జెట్ ఎయిర్‌వేస్ కార్యాలయాలు, సంస్థ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ నివాసంతోపాటు పలుచోట్ల కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ దాడులునిర్వహించింది. 538 కోట్ల రూపాయల వేరకు బ్యాంకులను మోసంచేసారన్న అభియోగాలపై నరేష్‌గోయల్, జెట్ ఎయిర్‌వేస్ ఇపుడు సిబిఐ దర్యాప్తును ఎదుర్కొంటున్నది. గోయల్‌తోపాటు ఆయన భార్య అనిత, మాజీ డైరెక్టర్ గౌరంగ్ ఆనందశెట్టి, మరికొందరు బ్యాంకు అధికారులపై కేసునమోదుచేసింది. కెనరాబ్యాంకు ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్ తమ మంజూరుచేసిన రుణమొత్తాలను ఇతర అవసరాలకు బదలాయించి, చెల్లింపులు చేయకుండా బ్యాంకు నష్టాలకు కారణమయ్యారని సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. ఏడు ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. జెట్ ఎయిర్‌వేస్ కొత్త యజమానులు జలాన్ కార్లోక్ కన్సార్టియంపైనా, గుర్‌గాంవ్‌లోని ప్రధాన కార్యాలయాలవద్దకూడా దాడులుజరిగాయి.

ఆర్థిక సమస్యలతోనే 2019 ఏప్రిల్‌నుంచే జెట్‌ఎయిర్‌వేస్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసింది.

ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద ఎయిర్‌లైన్‌గా నిలిచిన జెట్ ఎయిర్‌వేస్ 2019నుంచి తన కార్యకలాపాలనునిలిపివేసింది. పెరిగిపోయిన రుణభారానికి తోడు ఆర్థిక సమస్యలు కూడా సంస్థను వెంటాడాయి.

ఎయిర్‌లైన్‌ను యుఎఇ కేంద్రంగాఉన్న వ్యాపార వేత్త మురారిలాల్‌జలాన్, లండన్ కేంద్రంగ ఆఉన్న కాల్‌రోక్ క్యాపిటల్‌సంస్థలు 2021జూన్‌లో సొంతంచేసుకున్నాయి. అప్పటివరకూ కూడా జెట్ ఎయిర్‌వేస్ సుదీర్ఘకాలం దివాలాప్రక్రియలోనే నడిచింది.



# బిజెపితోనే దేశాభివృద్ధి

### కేంద్ర పథకాలకు రాష్ట్ర స్టిక్కర్లు
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి

**కాకినాడ బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే దేశం అభివృద్ధి చెందుతుందని తద్వారా అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగం ద్వారా అమలు అవుతాయని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ముగింపు సభ కాకినాడ అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానం, బిజెపి అమలు చేస్తోందన్నారు. మహనీయుల ఆలోచనలు అమలు చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారాన్ని సేవా మార్గంగా భావిస్తుందని, ప్రధాని మోదీ తాను ప్రధాని అని చెప్పుకోకుండా సేవకుడిని అని చెప్పిన సామాన్యుడని మోదీని కొనియాడారు. దళితుల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆస్తి హక్కులో సమాన వాటా ఇచ్చిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. అంబేద్కర్ నివసించిన ప్రాంతాలు అభివృద్ధి చేసిన పార్టీ బిజెపి అని అన్నారు. అంబేద్కర్కు నిజమైన గుర్తింపు, గౌరవం ఇచ్చిన పార్టీ బిజెపి మాత్రమే అన్నారు. కేంద్రం అందించే 23పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీలు ఓటు బ్యాంకుగా కాకుండా రాజ్యాధికారం కొరకు ఎదగాలని సూచించారు. ఆదర్శ గ్రామ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. 2014 తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ పౌరునికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే నరేంద్ర మోడీ నాయకత్వం తప్పనిసరి అని పేర్కొన్నారు. మనసు దోచుకునే వారిని కాకుండా, మన అభివృద్ధి కోరుకునే వారినే ఎన్నుకోవాలని కోరారు. అప్పుడే నిజమైన లబ్దిచేకూరుతుందన్నారు. అనంతరం పురందేశ్వరి ఆధ్వర్యంలో పలువురు బిజెపిపార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి చక్రవర్తి, బిజెపి మేధావుల ఫోరం కన్వీనర్ ముత్తా నవీన్, అధికార ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొం దయ్య, కర్రి చిట్టిబాబు, జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్కుమార్, పైడా కృష్ణమోహన్, గట్టి సత్యనారా యణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, పైడా కృష్ణ మోహన్, కవి కొండల భీమశేఖర్ తదితరులు పాల్గొ న్నారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ 93 బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ భవన్ చేరుకున్నారు. అంబేద్కర్ భవన్లో సభ ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభలో పలువురు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరయ్యారు.



శుక్రవారం కాకినాడ సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి



## వైభవంగా కపిలేశ్వరునికి పుష్పయాగం

**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి గురువారం మధ్యాహ్నం వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, నుంచి దాతలు 3టన్నులు పుష్పాలు, పత్రాలు విరాళంగా ఇచ్చారు. ఇందులో 12 రకాల పుష్పాలు, 6రకాల పత్రాలు ఉన్నాయి. ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల,అధికార అనధికారుల వల్ల భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వారికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. ఉదయం కపిలేశ్వరస్వామిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30గంటల నుంచి 9.30గంటల వరకు కపిలేశ్వరస్వామి,కామాక్షిఅమ్మవారి ఉత్సవర్లకు పాలు, పెరుగు,తేనే, పంచామృతం, చెరకురసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంతో సనకల స్నపన తిరుమంజనం అభిషేకం నిర్వహించారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు చామంతి, గన్నేరు, మొగలి,సంపంగి, జాజి,రోజా,తామర, మల్లి,వృక్షి, కనకాంబారంతో బాటు బిల్వ పత్రం, తులసీ, పన్నీరు ఆకులతో స్వామి,అమ్మవార్లకు పత్రపుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పయాగం కన్నులపండుగగా జరిగింది.



## 700 వేదపారాయణ పోస్టుల భర్తీ శుభపరిణామం

### హిందువులు అన్యమతస్థులుగా మారకుండా గిరిజన ప్రాంతాల్లో
### టిటిడి ఆలయాలు: విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి

**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో దేవాదాయశాఖ 700 వేదపారాయణదారుల పోస్టులు భర్తీ చేయడం శుభపరిణామమని,హిందువులు అన్యమతస్థులుగా మారకుండా గిరిజన ప్రాంతాల్లో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలు నిర్మించడం జరుగుతోందని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి తెలిపారు. వేదాలు పరిరక్షణచేసే దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుడని, వేదపారాయణానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనదిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చేస్తున్న కృషిఅభినందనీయమన్నారు. భక్తులకు త్వరగా వెంకన్న దర్శనం చేయించేందుకు టిటిడి అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం మంచిదన్నారు. ఆంధ్రప్రదేశ్లో హిందువులు మన మతాన్ని, ధర్మాన్ని గౌరవించాలని, ఇతర మతాలవైపు వెళ్ళకుండా సనాతన హిందూ ధర్మ వ్యాప్తికి టిటిడి విశేష కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖ పనితీరుపై ఆ శాఖ మంత్రిని అడిగితే చెబుతారని వ్యాఖ్యానించారు. తిరుమలకు వచ్చానని, ఆధ్యాత్మికక్షేత్రంలో ఇతర వ్యాఖ్యలు చేయబోనని స్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందస్వామి ఆలయం వద్దకు విచ్చేశారు. మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా విశాఖ శారదాపీఠాధిపతులకు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు.అనంతరం ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చదువులు పూర్తి చేసుకున్న త్రిపుల్ ఐటి విద్యార్థులకు షాక్

విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి: విద్యను ముగించుకుని ఇంటికి వెళ్ళేందుకు సన్నద్ధమైన త్రిపుల్ ఐటి విద్యార్థులకు ఆ విద్యా సంస్థ అధికారులు షాకిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నూజివీడు,శ్రీకాకుళం, ఇడుపులపాయ, ఒంగోలు క్యాంపస్లో ఫీజులు చెల్లించని 4వేల మంది అఖరి ఏడాది పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను ఆర్టీయూకేటీ నిలిపివేసింది.విద్యా దీవెన,వసతి దీవెన పథకా ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ అయినప్పటికి త్రిపుల్ ఐటిలకు విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించలేదు.దాంతో విద్యను పూర్తి చేసుకుని ఇంటికి వెళ్దామనుకున్న విద్యార్థులకు త్రిపుట్ ఐటీ యాజమాన్యాలు అనువ్యాంగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు అంగీకరించలదు,అంతేకాకుండా ఫీజులు చెల్లింపులు జరకపోతే అల్పాహారం, వసతి నిలిపివేస్తామని ఆర్టీయూకేటీ ఉత్తర్వులు జారీ చేసింది.యాజమాన్యం నిర్ణయంతో ప్రాంగణ ఎంపికల్లో ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. రీఎంబరు మెంటు ఫీజులు పడలేదని,అందువలనే కళాశాలలకు చెల్లించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.వారికి ఫీజులు ఎప్పుడు పడింది యాజమాన్యం పూర్తి వివరాలు సేకరించి వెల్లడించింది.ఈ వివరాలు సరికాదని కొందరు తల్లిదండ్రులు వాదిస్తున్నా,బ్యాంకు రికార్డు వివరాలను సైతం కొన్ని ట్రిపుల్ ఐటి యాజమాన్యాలు చూపిస్తున్నాయి.ఏలూరు జిల్లా నూజీవీడులోను ఇదే పరిస్దితి ఉంది.యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వమనడంతో అక్కడి విద్యార్థులు ఆందోళనకు దిగారు.ఈ క్రమంలో ఆందోళనకు స్పందించిన నూజివీడు త్రిపుల్ ఐటి ఎవో ప్రదీప్ విద్యార్థులకు ఫీజు బకాయిల చెల్లింపుకు మరో నెల గడువును ఇచ్చారు.విద్యార్థులను తాము ప్రభుత్వం నుంచి పెండింగ్ ఉన్న బకాయిలు చెల్లించమనలేదని,వారికి ప్రభుత్వం అందించిన ఫీజు మొత్తాలను కట్టమన్నామన్నారు.విద్యార్థులనుంచి తగిన పూచీకత్తుతో వారికి అవసరమైన మేరకు ధ్రువీకరణ పత్రాలు ఇస్తామన్నారు.

## ప్రజలు సంతోషంగా ఉండాలి

### వెంకన్నను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరి



**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జికె మహేశ్వరి తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి జస్టిస్ మహేశ్వరి ఆలయం వద్దకు రాగానే మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పట్టాల స్వాధీనం సరే! వాటి స్థలాలు ఉన్నాయా?

### ఎవరు అమ్మారు? ఎవరు కొన్నారు?




రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న పట్టాలు

**శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరల్లో సాగుతున్న పట్టాల భాగోతంలో రోజుకొక ట్విస్ట్ చోటు చేసుకుంటుంది.నాలుగురోజుల క్రితం ఓ మున్సిపల్ చిరుద్యోగి ఇంట్లో 1621 పట్టాలను స్వాధీనంచేసుకున్నట్లు రెవెన్యూ,పోలీసు, మున్సిపల్ అధికారులు ప్రకటించారు.ఈ మేరకు వివిధ సమీకరణలు పరిశీలనల తరువాత తహశీల్దార్ ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు 'చీటింగ్'కేసు నమోదు చేసారు.ఇక విచారణ వారి పరిధిలో ఉందని రెవెన్యూశాఖ ఊపిరి పీల్చుకున్నారు.

**ఇంత పెద్ద కుంభకోణం గురించి ఉన్నతాధికారల మౌనం వెనుక ఏమిటి?**

శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు సంబంధించిన పట్టాలు కొందరు దళారులు తమ చేతుల్లో పెట్టుకొని విచ్చల విడిగా విక్రయాలు జరుపుతున్నారు. రాజీవ్నగర్లో కోట్ల రూపాయల విలువ కల్గినో కుంభకోణం' బయటపడితే జిల్లా అధికారులు పెదవి విప్పకపోవటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.ఇందులో అంతర్యమేమిటి? ఈ విచారణలు పరిశీలనలు కూడా గతంలో 2014,2016లో జరిగిన విచారణలేనా? గతంలో స్పష్టంగా వేల పట్టాలుఅనర్హుల చేతుల్లోఉందని వెల్లడైనప్పటికి తరువాత విచారణ జరపలేదు. ప్రస్తుతం ఓ ఉద్యోగి ఇంట్లో 1621 పట్టాలు ఉన్నాయని నిర్ధారించారు. కేసు నమోదు చేసారు. శ్రీకాళహస్తి రాజీవ్నగర్కు సంబంధించి నాడు ఏడువేల మందికి పట్టాలు, పక్కాగృహాలు అందించారు. అయితే అప్పటిలోనే సుమారు 3వేల మంది అనర్హులులని నిర్ధారించారు. కానీ నాడు రెవెన్యూశాఖ ఖచ్చితంగా వ్యవహారించి పట్టాలు రద్దు చేసి ఉంటే నేడు వివాదాలు ఉండేవి కాదు.కానీ నాడు ఆ పని చేయటంతో దళారులకు వరంగా మారింది. ముఖ్యంగా కొందరు అధికార పార్టీ ముసుగులో విచ్చల విడిగా విక్రయాలు సాగుతున్నాయి. ఇక మున్సిపల్ ఉద్యోగి అల్లూరయ్య నుంచి పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. బాగుంది. అయితే ఆ పట్టాలకు సంబంధించిన స్థలాలు ఉన్నాయా? లేదా? అనే దిశగా విచారణ జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది.

**విచ్చల విడి వ్యాపారం:** శ్రీకాళహస్తికి సమీపంలో రాజీవ్నగర్, జగనన్నకాలనీల్లో గత రెండేళ్లుగా విచ్చల విడిగా ఇంటి స్థలాల వ్యాపారం సాగుతుంది. అమ్మకం దారులు అధికార పార్టీ మద్దతు దారులు, మీడియాకు సంబంధించిన వారు కాబట్టి కొనుగోలు దారులు కళ్ళు మూసుకొని కొనుగోలు చేస్తున్నారు. పట్టా లేదు. ఎలాంటి కాగితం లేదు అయినా తెల్లకాగితంపై లావాదేవిలు సాగుతున్నాయి.ప్రస్తుతం పట్టాల వివాదం చోటు చేసుకుంది.దాంతో గత రెండేళ్ళుగా కొనుగోలు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.మా పరిస్థితి ఏమిటని మలగుల్లాలు పడుతున్నారు. కాగా కాగితాల దళిత వాడ వాసులకు 2007లో ఇచ్చిన పట్టాలకు సంబంధించి ఇప్పటి వరకు స్థలాలు చూపలేదు.దాంతో వారు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతం కూడా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసారు. మరి ఈ పట్టాల భాగోతం ను అధికారులు ఎలా పరిష్కరిస్తారో లేక కేసులతో సరిపెడతారో వేచి చూడాలి.



## దేశవ్యాప్తంగా గ్రామాలలోని ఆలయాలలో ధూపదీప నైవేద్యాలు జరగాలి

### కుంభాభిషేకాలు,హోమాలతో పుష్కలంగా వర్షాలు
### కంచికామకోటిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి


**తిరుపతి,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న ఆలయాలలో ధూపదీపనైవేద్యాలు నిరంతరాయంగా జరగాలని, కుంభాభిషేకాలు, హోమాలు జరిపించడం వల్ల పుష్కలంగా వర్షాలు కురుస్తాయని కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి ఉద్ఘాటించారు. దేశంలో ఉన్న తీర్థక్షేత్రాలను శుభ్రంగా,ఆధ్యాత్మికభావం ఉట్టిపడేలా ఉండేలా సకలజనులు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో ఆలయాలు పునఃనిర్మాణాలు చేపట్టి కుంభాభిషేకాలు నిర్వహించాలని, అప్పుడే గ్రామం,జిల్లా,రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని సూచించారు. గంగ పుష్కరాలు సందర్భంగా తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ తల్లికి మహా కుంభాభిషేకం నిర్వహించడం శుభసూచకమని అన్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మహాకుంభాభిషేకం వైదిక కార్యక్రమాల్లో కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి పాల్గొని పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన గర్భాలయంలో గంగమ్మ తల్లి విగ్రహ పున:ప్రతిష్టచేసి ప్రత్యేక పూజలు చేశారు. గర్భాలయం శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సమర్పణ కార్యక్రమాలు స్వామి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిత్యం భగవంతుని స్మరిస్తూ ,జపిస్తూ ఉండాలని, అందరూ మంచి సంకల్పం కలిగి ఉండాలని, అదిమీకు సమాజానికి మంచిగా ఉపయోగపడుతుందన్నారు. 18వ శతాబ్ధంలో కంచి కామాక్షమ్మ ఆలయంలో తెలుగులో ఇలా రాసి ఉందని కుంభాభిషేకం చేసిన సకల జనులు"సంతోషించెదరి అన్నారు. తిరుపతిలో గంగమ్మకు కుంభాభిషేకం చేయడంతో తిరుపతి ప్రజలందరూ సంతోషంగాఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి ఉత్తరాధికారి స్మాత్మానందేంద్రస్వామి, రాష్ట్రమంత్రి ఆర్కె రోజా, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్రెడ్డి, గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్,ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నంనుంచి నూతన ఆలయంలో గంగమ్మతల్లి దర్శనం కల్పించారు.



## బెజవాడలో డ్రైనేజిలో పడి బాలుడు గల్లంతు

### దొరికిన మృతదేహం
### కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు

**విజయవాడ క్రైం,మే 5,ప్రభాతవార్త:** విజయవాడలోని గురునానక్ కాలనీలో ఉదయం అభి అనే ఆరేళ్లబాలుడు ఆడు కుంటూ వెళ్ళి ఆడుకుంటూ వెళ్ళి ఆ కాలనీలోని మురుగు కాల్వలో పడి గల్లంతయ్యాడు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో నగరంలోని డ్రెయిన్లు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పాటు శుక్రవారం ఉదయం కూడ కురిసిన వర్షానికి డ్రైనేజి ఉపొంగి ప్రవహిస్తుం డటంతో ఆ ప్రవాహంలో పడి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, మున్సిపల్ సిబ్బంది బాలుని ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని గంటలపాటు శ్రమించగా అక్కడికి కిలోమీటరు దూరంలో ఉన్న భాంతీనగర్కాలనీవద్ద మురుగుకాల్వలో బాలుని మృతదేహంలభ్యమయ్యింది. కుమారుని మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రుల ఆవేదన అక్కడికి చేరిన వారిని కలిచివేసింది.డ్రైనేజిలపై పై కప్పులేకపోవడం వలనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజిలపై పైకప్పులు వేసి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.




## వై.ఎస్.ఆర్.కల్యాణమస్తు, షాదీతోఫా నిధులు జమ
## జిల్లాలో 764 జంటలకు 4.36 కోట్ల రూపాయలు లబ్ది

**విజయనగరం, మే5 ప్రభాతవార్త:** వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద జనవరి, మార్చి2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లాలోని లబ్ధిదారులకు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కును అందజేశారు. ఈపథకం క్రింద జిల్లాలో మొత్తం 764 మంది జంటలకు 4.36కోట్ల రూపాయల లబ్ది చేకూరింది. వీరిలో బీసీ కులానికి చెందినవారు 694మంది, ఓసీలో ఒకరు, ఎస్సీ కులానికి చెందిన వారు 63, ఎస్టీలో ఆరుగురు లబ్ది పొందారు. వీరిలో వికలాంగులకు చెందినవారు 10మంది, కులాంతర వివాహం చేసుకున్నవారు 31, మైనారిటీలు 3, ఒకేకులానికి చెందిన జంటలు 720 మంది ఉన్నారు. ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ జంటలకు ఒక లక్ష రూపాయల చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్.సి,ఎస్.టిలకు లక్షా 20వేల చొప్పున, బి.సిలకు 50 వేలు, బిసి కులాంతర వివాహం చేసుకున్న వారికి 75 వేలు, వికలాంగులకు లక్ష 50వేలు, రిజిస్టర్ అయిన భవన కార్మికులకు 40 వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల తల్లులఖాతాలకు, తల్లులు లేని యెడల ఆడ పిల్లల ఖాతాలకునేరుగా జమచేస్తోంది.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడికల్యాణ చక్రవర్తి,డిఎల్డి.ఓనిర్మలాకుమారి,సోషల్వెల్ఫేర్ డిడిరత్నం,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అడిగేవారు లేకే వెలిగొండ ప్రాజెక్టు ఆలస్యమని రైతుల ఆవేదన

### టన్నల్ బోరింగ్ మిషన్తో సొరంగాలు తవ్వాలి..
### కానీ మధ్యలో మాన్యువల్తో జరిగిన తవ్వకంతోనే తిప్పలు



**పెద్దదోర్నాల, ప్రభాతవార్త:** శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పెద్దదోర్నాల మండలం కొత్తూరు నుండి నల్లమల అరణ్యంలో కొల్లంవాగు కృష్ణా నది ఒడ్డు వరకు 18 కిలోమీటర్ల మేర భూమి లోపల టన్నల్ బోరింగ్ మిషన్తో మాత్రమే సొరంగాలు తవ్వేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం డిజైన్ చేసి అలైన్మెంట్ మంజూరు చేశారు. దీంతో మొదటి, రెండు సొరంగాల తవ్వకం పనులు టన్నల్ బోరింగ్ యంత్రాల ద్వారా చకచక చేపట్టారు. ఆ తదుపరి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కూడా టన్నల్బోరింగ్ మిషన్తోనే పనులు కొనసాగించారు. మొదటి సొరంగం 15 కిలోమీటర్లు మేర తవ్వకం పూర్తి చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పనులు వేగవంతం చేసి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మిగిలించిన 5 కిలోమీటర్ల మొదటి సొరంగం పనులు టన్నల్ బోర్ మిషన్లోనే పూర్తి చేయించగలిగారు. ఇక రెండో సొరంగం గమనిస్తే ఇక్కడ తిరుకాసు చోటుచేసుకుంది. రెండో సొరంగాన్ని టన్నల్ బోరింగ్ మిషన్తో కాకుండా బ్లాస్టింగ్లు పెట్టి మ్యానువల్తో తవ్వుతున్నారు. తవ్విన వ్యర్థాలు కొల్లం వాగు వద్ద ఆటంకంగా మారాయి. అడవిలో పడిన వర్షపు నీరు నేరుగా కృష్ణానది శ్రీశైలం డ్యామ్లో చేరుతాయి. అయితే కొల్లం వాగు వద్ద అడ్డుగా ఉన్న తవ్వకం వ్యర్థాలు వలన వర్షపు వరద ప్రవహం కృష్ణా నదిలోకి వెళ్లకుండా హెడ్ రెగ్యులేటర్ లోకి నేరుగా వచ్చి ప్రవేశిస్తున్నాయి. దీనికి తోడు హెడ్ రెగ్యులేటర్ వద్ద తలుపులు కూడా మూత వేయకపోవడంతో రెండో సొరంగంలోకి వరద నీరు ఉధృతంగా చేరాయి. మొదటి సొరంగం వద్ద అప్రోచ్గా తీసిన కాలువ ద్వారా కూడా నీరు ఉధృతంగా వస్తుండటంతో నీటి ప్రవహంతో టన్నల్ ఎగ్జిట్ పాయింట్ వద్ద జలమయమైంది. దీంతో లోకో రైల్ పట్టాలు కొట్టకపోయాయి. పరికరాలు మునిగిపోయాయి. పనులు నిలిచిపోయాయి. కొండల నుంచి కొల్లం వాగు వద్దకు ప్రవహించే అధికారులు ప్రయత్నాలు సాగించారు. వరద నీటి ఉధృతి పెరగడంతో పనులన్నీ నిలిచిపోయాయి. ఇదిలా ఉంటే మొదటి సొరంగం నుండి రెండో సొరంగంలోకి అడ్డదారులు చేసి తవ్వకం పనులు చేపట్టడంతోనే ఇలా జరిగిందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి గుడూరి ఎరిక్షన్బాబు ఆరోపించారు. ఒకే సమయంలో మూడు ప్రదేశాల్లో పనులు చేపట్టి మట్టి రాళ్ల వ్యర్థపదార్థాలు కొల్లం వాగులో వేశారని దీంతో వర్షం నీరు నేరుగా కృష్ణానదిలోకి వెళ్లకుండా త్వవకం జరిపిన వ్యర్థాలు అడ్డుగా మారాయని అన్నారు. ఇదిలా ఉంటే అడిగేవారు లేకనే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఇలా సాగుతున్నాయని రైతులు గుజిగుంట్లు పడుతున్నారు. ముందుచూపు లేకనే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యమవుతున్నాయని, టన్నల్ బోరింగ్ మిషన్తో తవ్వకాలు జరిపి ఉంటే ఇలాం ఆటంకాలు ఉండేవి కావని, ఈపాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యేదని, ఈ ప్రాంత రైతులు ఆవేదన చెందుతున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా కూడా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోవడంతో రైతులు పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉంటే ఫీడర్ కాలువపై వంతెనలు నిర్మాణ పనులు మరికొన్ని స్ట్రక్చర్ పనులు పెండింగ్లో ఉన్నాయి. తీగలేరు కాలువ పనుల పరిస్థితి కూడా ఇదే. ముంపు గ్రామాలను అక్కడి నుంచి ఇంకా తొలగించలేదు. వారికి పునరావాసం కల్పించలేదు. ఆర్ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం వంటివి ఇంకా అందలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇవ్వన్నీ జరిగి ఎన్నికల లోపు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం జరగాలని ఆశిద్దాం. ఇదిగో అదిగో అంటూ వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభించకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా పాలకులు కాలం గడిపితే ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పాలకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైఎస్సార్సీ పాలనలో నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారం

### విచ్చలవిడి మాదకద్రవ్యాల నియంత్రణలో సర్కార్ వైఫల్యం

**తిరుపతి,మే 5 ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగుసంవత్సరాల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్రాష్ట్రం అభివృద్ధిలో వెనుకంజలో ఉందని, యువతకు ఉపాధిఉద్యోగాలు లేక నిరుద్యోగంతో భవిష్యత్తు అంధకారం చేసిందని తెలుగుదేశంపార్టీ, తెలుగు యువత నిరసన తెలిపింది. రాష్ట్రంలో పరిశ్రమలు, ఉద్యోగాలకు బదులు మాదకద్రవ్యాలు, గంజాయి,డ్రగ్స్ విక్రయాలు పెరిగిపోయాయని ఆరోపించారు. శుక్రవారం తిరుపతిలోని ఎన్టీఆర్ కూడలిలో తిరుపతి ఇన్ఛార్జి సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్ఛార్జి నరసింహయాదవ్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, వట్టికుంట చిన్నబాబు, మహేష్యాదవ్, ఊకా విజయకుమార్, మునిశేఖర్రాయల్, తెలుగుయువత నాయకులు ఆర్పి శ్రీనివాస్, కంకణాల రజినీకాంత్, ఆనంద్గౌడ్, పెరుమాళ్ ,మధు, సందీప్, రాఘవ తదితరులు నల్లదుస్తులుధరించి డ్రగ్స్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలనచేతగానీ సిఎం డౌన్డౌన్ అంటూ విమర్శలు చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మాదకద్రవ్యాలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.




## చంద్రబాబు పర్యటనపై ప్రభుత్వ ఆంక్షలు సిగ్గుచేటు

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ




**రాజమహేంద్రవరం బ్యూరో, మే 5,ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో రైతులు కష్టాలు తెలుసుకునేందుకు స్వయంగా పంట నష్టాన్ని పరిశీలించేందుకు ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో పర్యటిసు_న్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనపై ఆంక్షలు విధించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరి తేటతెల్ల_మవుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఎద్దేవా చేశారు. పంట నష్టం పరిశీలించకుండా ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని చంద్రబాబు పోలాల్లోకి వెళ్లకుండా ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసమన్నారు. రామచంద్రపురం మండలం వెగాయమ్మపేట సహా పలు ప్రాంతాల్లో_ పోలీ సులు ఆంక్షలు విధించుతుంటే ఇది ప్రజాస్వామ్య దేశమేనా అని జ్యోతుల నెహ్రూ అన్నారు. పోలీసులు వైసిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకమైనదని మునిగిపోయిన వరి పోలాలకు ఎకరాకు నష్ట పరిహారం రూ.30వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసిన మా అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని జ్యోతుల నెహ్రూ అన్నారు. అవసరమైతే పొలాలకు నడుచుకుంటూ వెళ్లాలని భావిస్తున్న చంద్రబాబునాయుడు రైతులకు ఆపద్భాంధవుడిగా మారాడని ఆయన పర్యటనవల్లే ప్రభుత్వం దిగివచ్చి రైతులను ఆదుకొంటుందని జ్యోతుల నెహ్రూ అన్నారు.

# రంగ వైభవంగా కోదండ రాముడు విగ్రహ ప్రతిష్ట



జనార్ధన వరం(చాట్రాయి) మే5, ప్రభాతవార్త : చాట్రాయి మండలం జనార్ధన వరం గ్రామంలో శుక్రవారం శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ సమేత కోదండ రాముని విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. వేద పండితులు గత మూడు రోజుల నుండి హెూమాలు యజ్ఞాలు నిర్వహించగా శుక్రవారం పూర్ణాహుతి పూర్తి చేసి కోదండ రాముని ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం రంగా రంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అని ఏర్పాటు చేయడంతో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం రామనామ స్మరణతో మారుమోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేల సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చాట్రాయి ఎస్సై ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం సీతారాముల కళ్యాణం రంగ రంగ వైభవంగా నిర్వహించగా భక్తులు వేల సంఖ్యలో పాల్గొని శ్రీరామ చంద్రునికి జై జైలు పలికారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న

## వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మేయర్ ఉద్ఘాతన

ప్రభాతవార్త-ఏలూరు : పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వహించేందుకు వైఎస్ఆర్ ళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా అండగా నిలుస్తుందని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కళ్యామస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి లబ్దిదారులకు నిధులు విడుదల చేసిన సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ



కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా, ముస్లీం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ షాదీతోఫా ద్వారా రెండవ దఫా ఆర్ధికసాయం అందిస్తూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు. వివాహానికి కనీస ఖర్చులు కూడా భరించలేని కుటుంబాలకు ఈ పథకాలు ఒక ఓదార్పు ఆసరాగా నిలుస్తాయన్నారు. అప్పుల బారిన పడకుండా

# జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏలూరు వారి సమ్మర్ కోచింగ్ క్యాంపు వసంత నగర్ కాలనీలో శుక్రవారం ఉదయం ఎస్ ఐ టి.సుధీర్,మరియు గ్రామ సర్పంచ్ కె.స్వర్ణ లత ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు చెడు వ్యసనాలు మానుకొని ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొని ఫిజికల్ గా ఫిట్ అవ్వాలని ఆటలు ఆడటం మన ఆరోగ్యానికి మంచిది అని తెలిపారు.అలాగే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ కోచ్ ఉదార్ల విజయ్ మాట్లాడుతూ మండలంలో తొలిసారిగా ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను %ూూడ%డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏలూరు (చీఫ్ కోచ్) శ్రీనివాస్ ద్వారా నిర్వహిస్తునాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ రుద్ర సూర్య నాగ కళా శివాజీ, ఎంపీటీసీ పెద్దిరెడ్డి రమ్య కుసుమ నాగేశ్వరరావు, గ్రామ వార్డ్ మెంబర్ అచ్యుత జగన్మోహిని,చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం,సీనియర్ జర్నలిస్ట్ ఊదర్లజోషి, గ్రామ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.



# అధైర్య పడవద్దు ఆదుకుంటుంది సర్కార్

## విపత్తుల నిర్వహణ కమిషనర్ కన్నబాబు





భీమవరం, పాలకోడేరు ప్రభాతవార్త : జిల్లాలో వరి పంట పొలాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి తో కలిసి పరిశీలించిన రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ కమిషనర్, పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కే. కన్నబాబు . శుక్రవారం పాలకోడేరు మండలం మోగల్లు , దోసలవు పుంత గ్రామాలలో రైతుల పంట పొలాలను జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల పంటలు నష్టపోకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆయన రైతులకు సూచించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఆయన రైతులకు ధైర్యం చెప్పారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని అంతా కూడా ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. దళారుల బారిని పడి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి , జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి , భీమవరం ఆర్డీవో దాసిరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, పాలకోడేరు మండలం తాసిల్దార్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర యువతకు మత్తుమందులు సరఫరా- తోట సీతారామలక్ష్మి.

భీమవరం మే 5 ప్రభాతవార్త :భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులు జగన్ జాబ్ కాలెండర్ కోసం ఎదురుచూసి ఉద్యోగాలు రాక పనులు దొరక్క కొంతమంది యువకులు మత్తు మందులకు బానిసలుగా తయారవుతున్నారని ఆరోపించారు.రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన అది ఆంధ్రప్రదేశ్ నుంచే ఎగుమతి అవుతుందనేదానికి జగన్ ప్రభుత్వ ఘనతగా చెప్పుకోవాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఒక్కరిని కూడా వదలకుండా అధికపన్నులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని కష్టపడి చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రేవు వెంకన్న కొయ్యలగడ్డ గణపతి మామిడిశెట్టి ప్రసాద్ మాదాసు కనకదుర్గ



గునుపూడి తిరుపాల్ ఎద్దు యేసుపాదం మైలాబత్తుల ఐజాక్ బాబు గంట త్రిమూర్తులు పంతం వెంకటసతీష్ కోళ్ల నాగబాబు చల్లబోయిన గోవింద్ మాంతి గణపతి సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా లంకి చిన్ని సతివాడ హరిబాబు మాత సురేష్ విజ్జురోతు రాఘవులు గొంతేన శ్రీనివాస్ బొక్క శ్రీనివాస్ ఎలమంచిలి శ్రీనివాస్ ఎండి అసలంభాష భూపతిరాజు బుజ్జిరాజు అంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తడిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి డా కారుమూరి నాగేశ్వరరావు



ప్రభాత వార్త పెరవలి మండలం : శుక్రవారం సాయంత్రం పెరవలి మండలం కానూరు గ్రామంలో ఆర్బికే, రైతు లతో, మిల్లర్ల తో ముఖాముఖి లో పౌర సరఫరా కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వర రావు, రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతులు నష్టపోకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యమని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిల్లర్ల ద్వారా అవసరమైన గన్ని బ్యాగులను సేకరించడం జరుగుతోందన్నారు. రైతే గన్ని బ్యాగులు, హమాలీ, రవాణా సదుపాయం కల్పించుకుంటే ఆమేరకు నేరుగా రైతు ఖాతాలకు వాటిని నేరుగా చెల్లింపులు జరుపుతున్నట్లు తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు, మిల్లర్లకు మేలు జరిగే విధానంలో పూర్తి పారదర్శతతో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, రైతుల స్నేహపూర్వక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. తడిసిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసే మిల్లుకు తరలించే విధంగా అధికారులు పని చేస్తారని భరోసా ఇచ్చారు. రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు రహదారుల పై, బహిరంగ ప్రదేశాల్లో అరపేట్టడం కోసం ఉంచిన ధాన్యం యుద్ధ ప్రాతిపదికపై మిల్లులకు తరలించాలని జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ కు సూచనలు చేశారు. తేమ శాతం ఎక్కువ ఉన్న అరబెట్టే ప్రక్రియ అందుబాటులో ఉన్న దృష్ట్యా ఆమేరకు రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు చేసిన ధాన్యం కు సంబంధించి 80 శాతం పైగా నగదు రైతుల ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. గతంలో 5ఎన్నడూ లేని విధంగా త్వరితగతిన చెల్లింపులు జరుపుతున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి లో పర్యటించి రైతులకు, మిల్లర్లకు సూచనలు చెయ్యడం జరిగిందన్నారు. క్షేత్ర5స్థాయిలో వాస్తవ పరిస్థితిని అంచనా వేసేందుకుహా పర్యటన చెయ్యడం జరిగిందన్నారు పౌరసరఫరాల మంత్రి కారుమూరి నాగేశ్వర రావు తో కలిసి రైతులతో, మిల్లర్ల తో మాట్లాడడం జరిగిందన్నారు. గన్ని బ్యాగుల కొరత, హమాలీల కొరత లేదని అన్నారు. రానున్న 20 రోజుల్లో లక్ష్యాలను సాధించడానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ లకు దిశా నిర్దేశనం చేశామని ఆయన అన్నారు.రైతులకు మద్దతు ధర కల్పించడం లో తడిసిన ధాన్యం కొనుగోలు కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ అన్నారు. ప్రభుత్వం రైతులకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆమేరకు మద్దతు ధర కు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇబ్బంది కలిగితే 1967 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చెయ్యవచ్చు అని పేర్కొన్నారు. ఈ పర్యటన లో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఇతర అధికారులు, రైతులు, మిల్లర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# కాళ్లకూరులో రథోత్సవం

కాళ్ల, మే 5 (ప్రభాతవార్త) : ప్రతి సంవత్సరం స్వామి వారి కళ్యాణం అనంతరం రథోత్సవం నిర్వహించడం సాంప్రదాయమని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన రథోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రథోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. ముందుగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సిబ్బంది గ్రామ గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుట్ట బొమ్మలు, మేల తాళాలు, తీన్మార్ డప్పు వాయిద్యాలు, శక్తి వేషాలు, బ్యాండ్ మేళాలతో స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ధర్మకర్తల



మండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు, బోర్డు మెంబర్లు, పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణకుమార్ భక్తులకు భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# ధాన్యం కొనుగోలుపై ఇటువంటి అనుమానాలు పెట్టుకోవద్దు

వీరవాసరం, ప్రభాతవార్త , మే 5: ప్రతికూల వాతావరణంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి అన్నారు. వీరవాసరం మండలం నందమూరు గరువు రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బాలేపల్లి రోడ్ లో కల్లాలలో అరబెట్టిన ధాన్యాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. మీరు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఆందోళన చెందవద్దని జిల్లా జాయింటు కలెక్టరు భరోసానిచ్చారు. ఈ రోజు వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎంత మంది రైతులు వచ్చారు, ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆయన అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, తేమ శాతం లెక్కింపు యంత్రాలను, కాటా, స్టాక్ రూమ్ తది వాటిని పరిశీ లించి, అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ



ప్రభుత్వం ఆలోచన చేసి రైతులకు ఇబ్బంది లేని విధంగా నూతన ధాన్యం కొనుగోలు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింద న్నారు. గతంలో దళారులు, మిల్లర్లు ప్రమేయంతో సరైన గిట్టు బాటు ధర లభించేది కాదన్నారు.

# సీతారామలక్ష్మీపై తప్పుడు ప్రచారం చేసిన వారిని అరెస్టు చేయాలి

భీమవరం మే 5 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి గురించి ఫేస్ బుక్ సోషల్మీడియాలో అసత్య తప్పుడు ప్రచారం చేసినవారిని అరెస్టు చేయాలని భీమవరం టిడిపి నాయకులు 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నిన్న జరిగిన టిడిపి అధినేత నారా చంద్రబాబు పర్యటనను విఫలం చేయాలని కుట్రతో పార్టీ నాయకురాలు తోట సీతారామలక్ష్మి మృతి చెందారని శ్రద్ధాంజలి ఫోటోను ఫేస్ బుక్ ద్వారా తెలియజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న తోట సీతారామలక్ష్మిపై అసత్య ప్రచారం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ భీమవరం మున్సిపల్ చైర్మన్ గా రాజ్యసభ సభ్యురాలు గాను గౌరవప్రదమైన పదవులు నిర్వహించిన తోట సీతారామలక్ష్మీపై అసత్య అబద్ధపు ప్రచారాలుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 1 టౌన్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇనస్పెక్టర్ వారికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రేవు వెంకన్న కొయ్యలగడ్డ గణపతి మామిడిశెట్టి ప్రసాద్ మాదాసు కనకదుర్గ గునుపూడి తిరుపాల్ ఎద్దు యేసుపాదం మైలాబత్తుల ఐజాక్ బాబు గంట త్రిమూర్తులు పంతం వెంకటసతీష్ కోళ్ల నాగబాబు చల్లబోయిన గోవింద్ మాంతి గణపతి సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా లంకి చిన్ని సతివాడ



హరిబాబు మాత సురేష్ విజ్జురోతు రాఘవులు గొంతేన శ్రీనివాస్ బొక్క శ్రీనివాస్ ఎలమంచిలి శ్రీనివాస్ ఎండి అసలంభాష భూపతిరాజు బుజ్జిరాజు అంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### గీత కార్మికులు తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలు



లింగపాలెం ప్రభాతవార్త మే 5...లింగపాలెం మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన నాయుడు సత్యనారాయణ అనే గీత కార్మికుడు శుక్రవారం ఉదయం తాడిచెట్టు పైకి ఎక్కి కళ్ళు గీసే ప్రయత్నంలో చెట్టు పైనుంచి కింద పడి తీవ్ర గాయాల పాలై ఏలూరులో హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు

### అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: డి. సువర్ణరాజు



దేవరపల్లి మే 5 (ప్రభాతవార్త): అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాట్నం గణేష్ ఆధ్వర్యంలో దొడ్డిగర్ల సువర్ణ రాజు జనసేన నాయకులు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం పర్యటించి వివిధ పంటలు నష్టపోయిన రైతులను కలిసి అకాల వర్షాల కారణంగా కలిగిన కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ సంగాయిగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు ఆరేటి సూర్యనారాయణ రావు సాగుచేసిన13 ఎకరాల వేరుశెనగపంట, 18 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టిన పంట చేతికందొచ్చే సమయంలో పూర్తిగా దెబ్బతినడంతో ఏమి చేయాలో తోచని పరిస్థితుల్లో ఉనాన్నని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కౌలు రైతులను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలకు తడిసి దెబ్బతిన్న వరి, మొక్కజొన్న తదితర పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి మానవతా దృక్పథంతో రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించడానికి రైతుల ధర స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు తీవ్రంగా దెబ్బతిన్న రైతుల వద్దకు ప్రజా ప్రతినిధులు వెళ్లకపోవడం శోచనీయమని, ముఖ్యమంత్రి రైతులకు సహాయం చేస్తానని ఒక స్పష్టమైన అధికారిక ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల రవికుమార్, ఆరేటి రత్నం, కళ్లెం శ్రీను, గుమ్మడి పోసి, పంపన ఏసు, ఉందుర్తి రత్తయ్య, యామర్తి కృష్ణ, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

### కారల్ మార్క్స్ 205వ జయంతి




దేవరపల్లి మే 5 (ప్రభాతవార్త):సమానత్వం సమ సమాజం కోసం పాటుపడిన వ్యక్తి కారల్ మార్క్స్ అని ప్రగతిశీల కార్మిక సమీక్ష రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కె. మస్తాన్ అన్నారు.ప్రగశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం కారల్ మార్క్స్ 205 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్టు సిద్ధాంతకర్త యుక్తవయసులోనే సమాజం పట్ల అవగాహన కలిగి "తత్వ శాస్త్రాన్ని"రచించాడని, చైనా, రష్యా, క్యూబా, వియత్నం తదితర దేశాల్లో జరిగిన తిరుగుబాటు పోరాటాలకు కారల్ మార్క్స్ దిక్సూచిగా నిలిచాడని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్మిక వర్గానికి పిలుపునిచి ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటానికీ మార్గదర్శిగా నిలిచిన మహనీయుడని అన్నారు. మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, జానీ, మల్లి మొగ్గలపోసి బాబు, వేముల వెంకటేశ్వరరావు, బంగారయ్య, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

### దర్భ గూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం



జీలుగుమిల్లి, మే-05, ప్రభాతవార్త: మండలంలోని దర్భ గూడెం, లక్ష్మీపురం గ్రామాలలో పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు పార్టీలకతీతంగా పథకాల అందజేస్తున్నామని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లం వసంతరావు, దర్భ గూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి. ఉప సర్పంచ్ కే రాఘవరెడ్డి ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, సీనియర్ నాయకులు నాయకులు కొల్లూరి రాంబాబు, అంబటి పుల్లారెడ్డి. బి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, వనమా రామకృష్ణ, సందా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాల్టీకి వాటర్ ట్యాంకర్ బహూకరణ




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రజలకు ఉపయోగపడే ప్రతీ కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నానెరు. జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు తపన ఫౌండేషన్ ద్వారా జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీకి కొత్త వాటర్ ట్యాంకర్‌ను శుక్రవారం బహూకరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి చేతుల మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ కొద్ది నెలల క్రితం మున్సిపాల్టీకి మూడు చెత్త సేకరణ రిక్షాలను అందజేసినట్లు గుర్తు చేశారు. ఆసమయంలో మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ విజ్ఞప్తి మేరకు వాటర్ ట్యాంకర్‌ను అందజేస్తున్నట్టు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడుతూ మున్సిపాల్టీకి వాటర్ ట్యాంకర్‌ను అందజేసినందుకు పట్టణ ప్రజల తరపున గారపాటి చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి మున్సిపాల్టీకి అవసరమైన వాటిని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు,వైసీపీ నాయకులు బత్తిన చిన్న, బిజేపీ నాయకులు అర్జుల మురళీకృష్ణ, చౌటుపల్లి విక్రమకిషోర్, తానింకి శివనగేష్, మక్కిన శ్యామ్‌సుందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేతల పుట్టిన రోజు వేడుకలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తూ వృద్ధిలోకి రావాలని టీడీపీ నాయకులు డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు, గొల్లమందల శ్రీనివాస్‌లను విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనందశేఖర్ కోరారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం ప్రియదర్శిని కళాశాలలో మీడియా హౌస్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్‌చంద్రశేషు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్‌ల పుట్టిన రోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అలుగు ఆనందశేఖర్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అందరికి ఆప్తుడు, పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న శేషు రాబోయే కాలంలో ప్రజాప్రతినిధిగా సేవలందించే అవకాశం ఉందని, మిగతా వర్గాలతో పాటు మీడియాకు ప్రాధాన్యతనిచ్చి, వారి అభ్యున్నతికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ మీడియాలోనూ తనదైన పాత్ర పోషిస్తున్న గొల్లమందల శ్రీనివాస్ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఇరువురితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుమర్తి రామారావు దుశ్శాలువాతో సత్కరించి, మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కేవీ.రమణారావు, కేఎస్.శంకరరావు, పీఎన్‌వీ.రామారావు, ఎల్‌వీ.నాగకుమార్,క డలి గాంధీ, కె.రవికిరణ్, రాజేష్, కె.చందు, టీడీపీ నాయకులు రామలింగేశ్వరరావు, ఘంటా రామారావు, కె.కిరణ్, రాజేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వానాలు రావడం సహజం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : బీజేపీ సీనియర్ నాయకుడు, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ బీజేపీఅభ్యర్థిగా ప్రచారం పొందిన గారపాటి సీతారామాంజనేయ చౌదరిశుక్రవారం జంగారెడ్డిగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏలూరు ఎం.పీ స్థానం నుంచి పోటీ చేయమని ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతుందని, మీరు పార్టీ మారనున్నారా ? అని ప్రభాతవార్త ప్రశ్నించగా, ఆహ్వానాలు అందుతుండటం సహజమే కదా ! అని వ్యాఖ్యానించారు. తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా బీజేపీ పార్టీలో కొనసాగుతూ తపన ఫౌండేషన్ ద్వారా ప్రజోపకరమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ప్రస్తుతం తాను బీజేపీలో ఉన్నానని స్పష్టం చేశారు. తన రాజకీయ చరిత్ర, సేవా కార్యక్రమాలను తపన ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ప్రజోపకరమైన కార్యక్రమాలను గుర్తించాలన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయన నాయకత్వంలో టీడీపీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో శుక్రవారం దాసరి శేషు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ మెట్ట ప్రాంతం నుంచి ఒక సామాన్యుడు ఒక ప్రధాన రాజకీయ పార్టీకి అధికార ప్రతినిధిగా ఉండటం విశేషమన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, జిల్లా స్థాయి నాయకులు సాయిల సత్యనారాయణ, ఆకుమర్తి రామారావు పాల్గొన్నారు.

## నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వెంకన్న



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుల అభ్యున్నతికి సీఎం జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యుడు ఉన్నఉమట్ల ఎలీజా అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన చిప్పాడ నరసింహారావు (వెంకన్న) ఎమ్మెల్యే ఎలీజాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మల్లవరపు నాగపోశు , కామవరపుకోట అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి కొప్పుల దుర్గాప్రసాద్,ఉప్పలపు నాగేశ్వరరావు, అన్నవరపు సుబ్రహ్మణ్యం, సత్యం, బాలు, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : హనుమాన్ గురుభక్తికి, స్వామిభక్తికి గుర్తుకు వస్తారని, అందరూ సేవాగుణాన్ని పెంపొందించుకోవలసిన అవసరం ఉందని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామంజనేయ చౌదరి అన్నారు. జంగారెడ్డిగూడెంలో శుక్రవారం హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారామంజనేయ చౌదరి మాట్లాడుతూ ఈనెల 14వ తేదిన జరగనున్న హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అర్జుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ డబ్బు అందజేత



కామవరపుకోట, మే 5, ప్రభాతవార్త : కామవరపు కోట శివారు కొత్తూరు గ్రామానికి చెందిన కోలా యేసు ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ వాలంటీర్ సిరిగినేటి నాంచారయ్య కోలా ఏసుకు అందజేసే వృద్ధాప్య పెన్షన్ రు.2750 లను ఏలూరు ఆసుపత్రికి తీసుకువెళ్లి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్ నాంచారయ్యను పలువురు అభినందించారు.

### శాఖ గ్రంథాలయం వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పెనుమంట్ర, మే- 5 ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయం నందు విద్యార్థిని ,విద్యార్థులకు " వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించబడుచున్నదని గ్రంథాలయాధికారి శివ కుమార్ తెలిపారు. ఈ శిబిరం " మానవత మరియు గ్రంథాలయం సిబ్బంది కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరం లో విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులు వృధా కానివ్వకుండా , పుస్తక పఠనం ,కథలు వినడం చెప్పడం ,స్పోకెన్ ఇంగ్లీష్, పెయింట్ంగ్ ,నృత్యం ,చదరంగం, జికె మొదలగు వాటి గురించి పిల్లలకు నేర్పించబడున ని తెలిపారు .ప్రతి రోజు ఉదయం 8గం నుండి మధ్యాహ్నం 12 గం.వరకు జరుగును. ఈ శిబిరం ఈనెల 8వ తేదీన మొదలై జూన్ 16వ తేదీన ముగుస్తుందని తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోనవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. తల్లి దండ్రుల ను ఈ వేసవి శిబిరానికి పంపించవలసినదిగా గ్రంథ పాలకుడు శివకుమార్ తెలిపారు. ఈ అవకాశము ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తాడిచర్లలో గడపగడపకు వైయస్సార్



కామవరపుకోట మే 5, ప్రభాత వార్త : కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం గడపగడపకు వైయస్సార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతలపూడి ఎమ్మెల్యే ఉన్న మట్ల ఎలీజా ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పిటిసి కడిమి రమేష్, పండు జగదీష్, ఇమ్మడి భాస్కరరావు, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి







నరసాపురం ప్రభాతవార్త : ఈరోజు ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు మరియు మునిసిపల్ కమిషనర్ డాక్టరు కె.వెంకటేశ్వరరావు శుక్రవారం పట్టణలో 8 వార్డు నందు పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైన్ ఎప్పుడూ క్లీనింగ్ ఉంచాలని , ప్రతిరోజు వార్డుల్లో ఫాగ్గింగ్ చేయించుట జరగాలని, డ్రైన్ లో సిల్ట్ తీసిన తరువాత ఎమ్.ల్ ఆయిల్ చల్లించాలని,బ్లీచింగ్,సున్నం కలిపి తడిచెత్త తీసిన చోట చల్లించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.పట్టణ పారిశుద్ధ్య పరిస్థితులును మరింత మెరుగు పర్చుటకు పారిశుద్ధ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో 8 వార్డు కౌన్సిలర్ బి జయరాజు ,మునిసిపల్ కమిషనర్ డాక్టరు కె.వెంకటేశ్వరరావు మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ . ఎ.ఇ. లు ,శానిటరీ సిబ్బంది,శానిటరీ మెస్త్రీలు,సచివాలయ సెక్రెటరీలు మరియు.తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులు గ్రామీణ సమస్యలను అధ్యయనం చేయాలి




గణపవరం మే 5 ప్రభాతవార్త: గ్రామీణ ఆర్థిక ,సామాజిక సమస్యలకు తగిన పరిష్కారాలను కనుగొనడానికి విద్యార్థులకు కమ్యూనిటీసర్వీస్ ప్రాజెక్టు తోడ్పడుతుందని ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ అన్నారు. శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం డిగ్రీ మొదటిసంవత్సరం విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు అమలుకోసం గ్రామాల , అధ్యయనాంశాల ఎంపికకోసం జరిగిన "విద్యార్థులతో ముఖాముఖీ" కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు.ప్రధానవక్తగా హాజరైన డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు అమలు చేయడానికి గణపవరం పరిసరగ్రామాలలో చక్కని అధ్యయనాంశాలు ఉన్నాయని తెలిపారు. మన ప్రాంతపు గ్రామాల్లో విద్యార్థుల అధ్యయనానికి అనువైన సానుకూల వాతావరణం కూడా ఉందని అన్నారు.గోదావరి డెల్టాకు , కొల్లేరు సరస్సుకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో వ్యవసాయం , ఆక్వాసాగు , ప్రధాన ఆర్థిక కార్యకలాపాలుగా కొనసాగుతున్నాయని , అత్యధికప్రజలు వాటిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారని , ఆయారంగాలలో నెలకొని ఉన్న వాస్తవిక స్థితిగతులను విద్యార్థులు అధ్యయనం చేయవచ్చునని సూచించారు.రైతాంగకుటుంబాల ఆర్థిక , సామాజిక స్థితిగతులలో సంభవిస్తున్న మార్పులు ,గ్రామీణ ఉపాధులలో చోటు చేసుకుంటున్న పరిణామాలను , పరివర్తనలను విద్యార్థులు లోతుగా పరిశీలించాలని , సూచించారు. కోవిడ్ అనంతర ప్రజారోగ్య స్థితిగతులు , కోవిడ్ ప్రభావం , దాని పర్యవసానాలను కూడా అధ్యయనం చేయడం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి. మధురాజు,కమ్యూనిటీసర్వీస్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ డా. కే.స్వరూపరాణి, అధ్యాపకులు, ఎన్.వి.ఎన్.వి. శ్రీనివాసరావు , డా .జి. వెంకటరమణ , డి. వి. వి. చిన సత్యనారాయణ, పి. వి. రమేష్ బాబు తదితరులు మాట్లాడారు. డిగ్రీ మొదటిసంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోండి



భీమడోలు (నిడమర్రు), మే 5, ప్రభాతవార్త : వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథ పాలకుడు కె.శ్రీనివాసరావు అన్నారు. భీమడోలు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి జూన్ 16వ తేది వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు 40 రోజుల పాటు వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతుందన్నారు. 10 నుంచి 15 ఏళ్ళ లోపు చిన్నారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీతి కథలు, నేర్పించడం,న గ్రంథాలయంలోనిపుస్తకాలు చదివించడం, డ్రాయింగ్, సంగీతం, క్రాఫ్ట్, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు అంశాలపై శిక్షణనివ్వడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బస్ స్టాండ్ కు స్థలాన్ని పరిశీలించిన ఆర్టీసి అధికారులు



గోపాలపురం మే 05, (ప్రభాతవార్త): గోపాలపురంలో బస్ స్టాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఆర్టీసీ అధికారులు శుక్రవారం పరిశీలించారు. బైపాస్ రోడ్ద్ పక్కనే వున్న విలువైన 46 సెంట్ల స్థలాన్ని తన తండ్రి బీరపల్లి స్వామినాథ జానకి వెంకటరమణ రెడ్డి ప్రయాణ ప్రాంగణం నిమిత్తం ఆయన కుమారుడు సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ బీరపల్లి శ్రీకంఠ వెంకట కృష్ణ కిషోర్ బాబు ఆ స్థలాన్ని ఉచితంగా ఇవ్వడానికి ముందుకొచ్చారు. దింతో కాకినాడ ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.అరుణ్ కుమార్, కొవ్వూరు డిపో మేనేజర్ వైవివీ ఎన్.కుమార్ వచ్చి బైపాస్ రోడ్డు పక్కన కిషోర్ బాబు ఇచ్చిన స్థలాన్ని పరిశీలించారు. ఆ స్థలం బస్ స్టాండ్ నిర్మాణానికి అనువుగా ఉంటుందని అధికారులు భావించారు. ఉన్నతాధికారుల అనుమతి కోసం ప్రతిపాధనలు పంపిస్తామని అధికారులు తెలిపారు.

భూరిదాత కిషోర్ బాబుతో పాటు, సొసైటీ డైరెక్టర్ దాసరి కుటుంబరావు వచ్చిన అధికారులకు స్థలాన్ని దగ్గరుండీ చూపించారు.

## దోమలు మానవజాతికి పెనుముప్పుగా మారాయి : డిఎంహెచ్ఓ ఆశ



ప్రభాతవార్త-ఏలూరు : దోమలు మానవ సమాజానికి పెనుముప్పుగా మారాయని దోమ చిన్న కీటకమైనప్పటికీ దాని కాటు ఎవరికి కనిపించనప్పటికీ దాన్ని ద్వారా ప్రాణాంతక వ్యాధులైన మలేరియా, డెంగు, చికెన్ గునియా, మెదడువాపు వంటి ప్రణాంతక వ్యాధులు సంభవిస్తాయని దీనికి నివారణ పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ డి.ఆశ సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నర్సింగ్ విద్యార్థులు మరియు సిబ్బందితో అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఆశా పాల్గొని ప్రసంగిస్తూ మలేరియా అనేది ప్రపంచ వ్యాప్తంగా 106 దేశాలలో సమస్యాత్మకంగా ఉందని, దీని నిర్మూలించడానికి అన్ని శాఖల సహకారం కావాలని కోరారు. ఈ సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా భారత్ ప్రభుత్వం దోమల నియంత్రణ గాను దోమల మందు పిచికారి, సాయంత్రం సమయంలో సమయంలో పొగ వదలడం, గంబుషియా చేపలు వదలడం, దోమ తెరలు వాడడం, సాయంత్రం సమయంలో కిటికీలు వేయడం ద్వారా దాము కాటు నుండి సంరక్షించుకోవచ్చని సూచించారు ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఏవిఆర్.మోహన్ మాట్లాడుతూ జ్వరం వస్తే అశ్రద్ధ చేయవద్దని మలేరియా సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తామని మలేరియా కిట్స్ అన్ని సిద్ధంగా ఉన్నాయని, మలేరియా సంబంధించిన మందులు అన్నీ ఉచితంగా అందజేయపడుతుందని సూచించారు. జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ దోమ లార్వాదశలో మనము నిర్మూలించినట్లయితే మలేరియా వ్యాధిని తగ్గించుకోవచ్చని, చలి జ్వరం, కెమెరామెన్ తలనొప్పి చెమటలు పట్టడం మొదలుగు లక్షణాలు ఉంటే మలేరియా వ్యాధి కావచ్చని వెంటనే వైద్యుని సంప్రదించాలని, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఫ్రైడే డ్రై డే రోజున దోమల లార్వాలను నిర్మించడం జరుగుతుందని అన్నారు. విక్టర్ కంట్రోల్ హైజీన్ యాప్ లో శానిటేషన్ సమస్యలు నమోదు చేస్తారని చెప్పారు. అలాగే జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ 2001 లో ఆఫ్రికాలో మలేరియా విజృంభించి ప్రపంచ దేశాలను వణికించడంతో మలేరియాను ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007వ సంవత్సరంలో ప్రపంచ మలేరియా దినోత్సవంగా జరుపుకోవాలని సూచించిందన్నారు. మలేరియా జ్వరం ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల వల్ల వస్తుందని ఈ దోమ పెరిగే వాతావరణం గిరిజన ప్రాంతంలో అనుకూలంగా ఉంటుందని అందుకే అక్కడ మలేరియా అధికంగా ఉంటుందని చెప్పారు. రెండు రకాల మలేరియా పివి, పిఎఫ్ అధికంగా ఉంటుందని, మలేరియా సంబంధించిన పరీక్షలు మరియు మలేరియా జ్వరం మందులు ఉచితంగా అందరికీ పంపిణీ చేస్తారన్నారు. జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా ఆరోగ్య కార్యకర్తను, ఆశ కార్యకర్తకు సంప్రదించాలని సూచించారు. మలేరియా నిర్మూలనలో అన్ని శాఖలు భాగస్వామి కావాలని ప్రజలు కూడా సహకరించి మలేరియా నిర్మూలనలో పరిసరాలు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని వైద్యాధికారి డాక్టర్ రత్నకుమారి, డిపిఎంఓ

**డాక్టర్ బిఈఎన్ జ్యోతి, హెచ్ డబ్ల్యూసి**

నోడల్ ఆఫీసర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి, జె. గోవిందరావు డెమో నాగరత్నం, విజయ్, శాస్త్రి, ఎంపీహెచ్ఈఓ బసవరాజు, రవికుమార్, ప్రభాకర్ హెల్త్ సూపర్వైజర్లు

కృష్ణ, నరేంద్ర, సుబ్రహ్మణ్యం, హెల్త్ అసిస్టెంట్స్ రమేష్, శ్రీనివాస్ ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వీరవాసరం, ప్రభాతవార్త, మే 5 : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వీరవాసరం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఏపీ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మండల సమావేశం వీరవాసరం లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు ఇంటి వెంకటేశ్వరరావు, ఎం ఆంజనేయులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులతో సంవత్సరాల తరబడి పనులు చేయించుకోవడం తప్ప వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కానీ, పంచాయతీ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. టెండర్ తో నిమిత్తం లేకుండా పనిలో కొనసాగించాల్సి ఉన్న టెండర్ పేరుతో డబ్బులు వసూలు చేయడం ఆ పేరుతో ఇబ్బందులు పెట్టడం ఆగలేదని అన్నారు. గుర్తింపు కార్డులు గానీ ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన యూనిఫామ్, చెప్పులు, నూనెలు, సబ్బులు ఇవ్వడం లేదని అన్నారు. సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం వల్ల కొంతకాలం చేసి



మానివేయడం జరుగుతుందని దీనివల్ల పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీవోలను అమలు చేసి సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లుల ఏసు బబురం, రంగారావు, ప్రభాకర్ రావు, శ్రీను, ఉదార రావు, రాము, వెంకటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ అంకమ్మ తిరునాళ్ల ప్రారంభం

ఆరుగొలను పేట (చాట్రాయి)మే 5, ప్రభాతవార్త : కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా చాట్రాయి మండలంలోని ఆరుగొనలపేట గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవార్ల తిరునాళ్ళు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 104 సంవత్సరాల చరిత్ర కలిగిన లక్ష్మమ్మ అంకమ్మ తిరునాళ్లకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. శుక్రవారం నుండి ఆదివారం వరకు తిరునాళ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇజ్జి గాని చెన్నారావు, కార్యదర్శి ఇజ్జిగాని రామారావులు తెలియజేశారు. ప్రతి ఆట వైశాఖ మాసంలో పౌర్ణమి రోజున తిరునాళ్ల ప్రారంభం కావటం అనుమతిగా వస్తుందని ఆలయ కమిటీ తెలియజేసింది. ఈ మూడు రోజులు అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ జరుగుతుంది అని వారు తెలిపారు. గ్రామ దేవతగా పూజించే లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో వస్తారని అంతేకాకుండా ఈ గ్రామానికి చెందిన ఆడపడుచులందరూ ఏ ప్రాంతంలో ఉన్న



తిరునాళ్లకు తప్పనిసరిగా వస్తారని తెలిపారు. ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులందరూ విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటీ కోరింది.

## డిగ్రీ మొదటి సంవత్సరానికి హెల్ప్ డెస్క్

### వై యన్ కళాశాలలో డిగ్రీ కోర్సుల సందడి

నరసాపురం ప్రభాత వార్త : వై ఎన్ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు హెల్ప్ డెస్క్ ప్రారంభం స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు హెల్ప్ డెస్క్ ను ప్రారంబించి, మొదటి అప్లికేషనును కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.పి.వి.అప్పారావు కొనుగోలు చేశారు. 'ఇంటర్మీడియెట్ పాసైన విధ్యార్థిని, విధ్యార్థులు మొదటి సంవత్సరం డిగ్రీలో చేరేందుకు, తాము ఏ కోర్సులో ప్రవేశిస్తే ఎలా ఉంటుందనే విషయానికై, డిగ్రీ కోర్సుల గురించి, ఫీజు వివరాల గురించి వారికి అవగాహనకై కళాశాలలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామని, కావున నూతన ప్రవేశాలకై విధ్యార్థులు ఇక్కడకు వచ్చి తమ సందేహాలను, అనుమానాలను నివృత్తి చేసుకోవాలని' కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.పి.వి.అప్పారావు ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యాక్రమములో కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, వైస్



ప్రిన్సిపాల్ డా.సి.హెచ్. కనకారావు, బెజవాడ వెంకట రత్నం, పి.జి. ఇంఛార్జ్ డైరెక్టర్ డా. ఆర్.పార్ధ సారధి, ఉదయభాస్కర్,న బాలరాజు, కాలేజ్ను సూపరింటెండెంట్ తోట ఏడుకొండలు, ఆఫీస్ స్టాఫ్ అంబికా, ప్రభావతి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న

ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాధ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా వంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ఒక ట్రిపుల్ భోనంజా లాంటిదన్నారు. ఈ పథకం బాల్య వివాహాలను నియంత్రించడంతో పాటు కనీస విద్య పదోతరగతి పెట్టడంమూలంగా విద్యావ్యాప్తి, మరోప్రక్క తల్లిదండ్రులకు ఒక ఆసరాగా నిలుస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జంటలకు లక్ష రూపాయలు చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు రూ.1.20 లక్షలు, బిసి లకు రూ.50 వేలు, బిసి కులాంతర వివాహం చేసుకున్నవారికి రూ.75 వేలు, వికలాంగులకు రూ. లక్షా 50 వేలు, రిజిష్టరు అయిన భవన కార్మికులకు రూ.40 వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల తల్లుల ఖాతాలకు, తల్లులులేని ఎడల ఆడపిల్లల ఖాతాలకు నగదును నేరుగా జమ చేస్తుందన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి తదితర వర్గాలకు మనోధైర్యం కల్పించే విధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. వైఎస్ఆర్ కళ్యామస్తు, షాదీతోఫా పేద కుటుంబాల పిల్లలకు ఎంతో భరోసాగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువుతోనే మంచి భవిష్యత్ బాగుంటుందన్నారు. ఏలూరు జిల్లాలో వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, షాదీతోఫా కింద 598 మంది జంటలకు రూ. 4.62 కోట్లు అందించగా ఏలూరు నగరంలో 68 జంటలకు రూ.50 లక్షలు లబ్ధిచేకూరుతుందన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తాం : ఎస్పీ మేరీ ప్రశాంతి



ప్రభాతవార్త–ఏలూరు : విధి నిర్వహణలో నిమగ్నమైన పోలీస్ అధికారులు సిబ్బంది సంక్షేమానికి పెద్ద పేట వేస్తామని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలపై 'పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)"ను శుక్రవారం పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలను సంక్షేమ దివాస్ ను ఎస్పీ ప్రశాంతి ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ సమస్యలు గురించి ఎస్పీకి విన్నవించారు. సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసుకుని వాటిపై సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తూ పోలీస్ సంక్షేమ రోజు ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరించడం జరుగుతుందన్నారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే తమ లక్ష్యమని చెప్పారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరులో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురు ముద్దాయిలు అరెస్టు

ప్రభాతవార్త–ఏలూరు :ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురు ముద్దాయి లను అరెస్టు చేసి వారి వద్ద నుండి పది సెల్ ఫోన్లు ఉరువు 13000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వన్ టౌన్ సీఐ బి.ఆది ప్రసాద్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు గ్రామానికి చెందిన ఘంటా సింహాచలం, కొడమంచి నాగ, బల్లిపాడు భానుకిరణ్, మండవల్లి మండలం భైరవపట్నం గ్రామానికి చెందిన నున్నా రమేష్ మరి కొంతమంది కలిసి ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల తంగెళ్ళమూడి ప్రాంతం శివారులో ఉన్న భూపతిరాజు హైట్స్ అపార్ట్మెంట్లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు ఏలూరు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాలతో ఏలూరు డిఎస్పి పైడిశ్వరరావు పర్యవేక్షణలో ఏలూరు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ఆదిప్రసాద్ ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ ఎస్సై ఎన్. లక్ష్మణ బాబు తన సిబ్బంది మరియు ఏలూరు వన్ టౌన్ సర్కిల్ సిబ్బందితో 4వ తేదీ అర్ధరాత్రి దాడి చేసి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న సింహాచలం, నాగ, కిరణ్, రమేష్ లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు కాగా ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠాకు ప్రధాన సూత్రదారులు హైదరాబాదుకు చెందిన ముగ్గురు ప్రస్తుతం పరారీలో



ఉన్నారని వారిని త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన ముద్దాయిల నుండి 2 లాప్ ట్యాప్ లు, 10 స్మార్ట్ ఫోన్ లు, 3 కీ–ప్యాడ్ ఫోన్లు, రూ.13000 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ ఆది ప్రసాద్ చెప్పారు. ఈ దాడుల్లో లక్ష్మణ్ బాబు, వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ కమలాకర్ బాబు, కానిస్టేబుల్ జి.అజయ్ ఆర్.మోహన కృష్ణ, ఏలూరు రూరల్ కానిస్టేబుల్ నాగార్జున, నాగరాజు, హెూంగార్డ్ చిరంజీవి లను ఎస్పి ప్రశాంతి అభినందించినట్లు సిఐ ఆది ప్రసాద్ చెప్పారు.

## ఘనంగా శేష పుపెద్దిరాజు,లక్ష్మి దంపతుల పెళ్లిరోజు వేడుకలు ....

ఉండి. మే 5.ప్రభాతవార్త . మండల కేంద్రమైన ఉండి గ్రామానికి చెందిన సేవా తత్పరుడు సామాజికవేత్త శేషపు పెద్దిరాజు లక్ష్మీల పెళ్లిరోజు వేడుకలు అంగరంగ వైభవంగా కన్నులు పండుగ గా బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు ,సేవా కార్యకర్తలు నడుమ శుక్రవారం పెద్దిరాజు నివాసంలో ఘనంగా జరిగింది . పెద్దిరాజు కేకును కట్ చేసి పలువురుకు అందించారు . పెద్దిరాజు దంపతులను వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పలువురు ఆశీర్వదించి దీవించారు . పెద్దిరాజు చేసిన సేవలు తనకు మంచి గుర్తింపు తీసుకువచ్చాయనిపలువురు రాజకీయ వక్తలు కొనియాడారు .



## గ్రామీణ సమస్యల పరిష్కారానికి చర్యలు - ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్

ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు వైసీపీ పార్టీ కార్యాలయం నందు పాలకొల్లు మండలం కి సంబందించి గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,సచివాలయ కన్వీనర్స్ మరియు పంచాయితీ సెక్రటరీ లు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ లతో సమీక్షించిన – జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఈ సమావేశం లో భాగంగా వివిధ గ్రామాలలో వున్నటువంటి పలు సమస్యలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ మరియు పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్ కవురు శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో కవురు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గ్రామాలలో వున్నటువంటి ఇళ్ల పట్టాలు పంపిణీ, ఇళ్ల నిర్మాణములు,త్రాగునీటి సమస్య, కరెంట్ సమస్య,డ్రెయిన్లు మరియు సీసీ రోడ్లు మరియు ప్రజలకు అవసరమైన పనులు కొరకు గ్రామ సచివాలయ కార్యాలయాలకు వచ్చినపుడు తక్షణమే స్పందించి పనులు మరియు సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. సమీక్ష సమావేశం అనంతరం పాలకొల్లు మండల కన్వీనర్ మైఖేల్



రాజు గారి పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయం నందు కవురు శ్రీనివాస్ గారి అధ్వర్యంలో కేక్ కట్టింగ్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు... సదరు కార్యక్రమంలో మండల అధికారులు మరియు పాలకొల్లు మండల కన్వీనర్ మైఖేల్ రాజు , గవర కార్పోరేషన్ డైరెక్టర్ బోడ్డేటి సూర్యనారాయణ మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు గుమ్మపు పెద్దిరాజు , కన్వీనర్ పార్శి వెంకటరత్నం గారు,మండల పరిధిలోని సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ సచివాలయం కన్వీనర్ లు,పార్టీలో వివిధ హెూదా కలిగిన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఆలయంలో పర్వతనేని ఆలయాలను సందర్శించిన పర్వతనేని

చాట్రాయి, మే 5, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో జరుగుతున్న ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొనేందుకు తెలుగుదేశం నాయకులు పర్వతనేని గంగాధర్ పలు ఆలయాలను సందర్శించారు. మండలంలోని చీపురుగూడెం గ్రామం శివారు మంగపేటలో నిర్మించిన దుర్గామాత దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా చనుబండ గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. జనార్దనవరం గ్రామంలో కోదండ రాముని ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఆలయ నిర్మాణానికి కూడా ఆయన వంతు సహకారాలను అందజేశారు. నూజివీడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా మారిన పర్వతనేని చాట్రాయి



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఆయన సందర్శించిన ప్రతి ఆలయంలో ఆయనకు ప్రత్యేక పూజలు అందించి ఆయనకు ఆ భగవంతుడు ఆశీస్సులు అందాలని ఆలయ పూజారులు దీవిస్తున్నారు

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన

నూజివీడు 05 ప్రభాతవార్త: పంట నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని నూజివీడు మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ నిబంధనల పేరుతో కల్లాల్లో ఉన్న పంటకు నష్టపరిహారం ఇవ్వడానికి అవకాశం లేదని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు మొండి చేయి చూపాలని చూడడం జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని చాట్రాయి మండలం, పోలవరం తదితర గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న తదితరుల పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని నష్టపరిహారం నమోదుకు కల్లాల్లో పోసిన పంటను గుర్తించడానికి ప్రభుత్వ నిబంధనలు వర్తించడం లేదని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పేర్కొనడం తగదన్నారు. అన్నదాతను కడగండ్లు పాలు చేసే వారి ఉసురు ఈ ప్రభుత్వానికి తగలక తప్పదు అన్నారు. జగన్ రెడ్డి అవిధిగారంలోకి వచ్చాక వరుసగా రెండు సంవత్సరాలు కోవిడ్ వల్ల పంటలను అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆనాడు కేవలం కడప జిల్లాలోని రైతులను మాత్రమే జగన్ రెడ్డి గుర్తించి జగనన్న అరటిపండ్లను పంపించాడని పేరుతో మహిళా సంఘాలకు అరటిపండ్లు పంపించి అనంతరం వారి దగ్గర నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేశారన్నారు. ఆనాడు నూజివీడు నియోజకవర్గం లో అరటి పంట పండించిన రైతులు ఈ ప్రభుత్వానికి గుర్తు రాలేదన్నారు. ఇప్పుడు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగలక మానదు అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా



అన్నదాతల కష్టాలను గుర్తించి తక్షణం వారికి నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నూజివీడు సమస్యలు నావి అని అంటున్న స్థానిక శాసనసభ్యులు ఇప్పటికైనా రైతుల కష్టాన్ని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని తక్షణం నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఎమ్మెల్యే చిత్తశుద్ధితో కృషి చేయాలని ముద్దరబోయిన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి , నూజివీడు మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా ,నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ ,పర్వతనేని సాయి కృష్ణ తేనేటి కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.

## చింతపాడు గ్రామంలో ఎమ్మెల్సీ జయమంగళకు అభినందన సభ


మండవల్లి మే 5 ( ప్రభాతవార్త) మండలంలోని కొల్లేరు గ్రామమైన చింతపాడు గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణకు అభినందన సభ ఏర్పాటు చేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సభకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణలు పాల్గొనగా గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొల్లేరు గ్రామాల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు సయ్యపరాజు గుర్రాజు, ముంగర నరసింహారావు, గ్రామ పెద్దలు బలే



నాగరాజు, వీర్రాజు , వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో బుద్ధ పార్క్ ప్రారంభం : మేయర్ నూర్జహాన్

ప్రభాతవార్త–ఏలూరు : నగరంలో ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న బుద్ధ పార్కును నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు శుక్రవారం పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరోనా అనివార్య కారణాల వలన కొంతకాలంగా పార్కు మూతపడిందన్నారు. పార్కును మరలా పూర్తిగా సుందరీకరించారన్నారు. ఆసియా ఖండంలో బుద్ధ విగ్రహాల్లో ఒకటైన ఏలూరు బుద్ధ పార్క్ లోని 74 అడుగుల ఎత్తైన బుద్ధ విగ్రహం ఉందన్నారు. మరలా ఎప్పటిలాగే బోట్ షికార్, ఫౌంటెన్, క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే జెట్ ఫౌంటెన్లను ఏర్పాటు చేస్తున్నారని మేయర్ అన్నారు. నగర ప్రజలందరూ పార్కుకు విచ్చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించాలని మేయర్ నూర్జహాన్ కోరారు. తొలుత బుద్ధిని విగ్రహానికి పూలమాల



వేశారు. నగరంలో ఉన్న అన్ని పార్కులను సుందరకరించడం జరిగిందని వేసవికాలం వృద్ధులు, విద్యార్థులు నగర ప్రజలందరూ పార్కులకు వెళ్లి ఆహ్లాదకరమైన వాతావరణం లో గడపాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటకృష్ణ,స్థానిక కార్పొరేటర్ పిల్లంగోల శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ బాపిరాజు, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, కాంట్రాక్టర్ గోలి శరత్ రెడ్డి, పాలడుగు మురళి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి గేదులుమృతి



ప్రభాత వార్త పెరవలి మండలం: పెరవలి మండలం ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు తోడు పిడుగులు పడడంతో పెరవలి మండలం ఖండవల్లి గ్రామనికి చెందిన పిల్లి రామకృష్ణ గేదుల పాకపై పడడంతో పాకలోఉన్న సుమారుగా నాలుగు గేదులు మృతీ చెందినట్లు వాటి యజమాని తెలిపారు

## నీట మునిగిన పెనుగొండ సంత మార్కెట్...

పెనుగొండ మే 5 ప్రభాతవార్త: పెనుగొండ పట్టణంలో సంత మార్కెట్ ఏరియాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా వర్షపు నీరుతో నిలిచిపోయింది.ఎప్పుడు వర్షం వచ్చినా ఇదే పరిస్థితి.ఎట్టకేలకు పంచాయితీ అధికారులు స్పందించి పంచాయతీ మేస్త్రీలు భీమడోలు సాయి, తిక్కిరెడ్డి విజయ్,సిబ్బంది పర్యవేక్షణలో వర్షపు



నీరు బయటికి వెళ్లే విధముగా చర్యలు చేపట్టారు.

## సంపత్ వినాయక స్వామి మహిమ..



పెనుగొండ మే 5 ప్రభాత వార్త: పెనుగొండ గ్రామపంచాయతీ వద్ద కల శ్రీ సంపత్ వినాయక స్వామి వారి ఆలయం నకు 50 వేల రూపాయలు ఖరీదు చేసే ఇత్తడి తాపడాన్ని ద్వార బంధానికి సంప్రోక్షలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తేతల శ్రీరామారెడ్డి తెలియజేశారు. తన భక్తులు ఆయురారోగ్యాలతో పాటు సిరి సంపదలతో మంచి భవిష్యత్తుని కలిగి ఉండాలని, సంతోషం, ఆనందం మరియు విజయాలకు ప్రతీకగా నిలిచే వినాయకుడు కొన్ని వేల సంవత్సరాల నుండి ఆశీర్వదిస్తూనే ఉన్నాడు. ఈ సందర్భంగా శ్రీరామారెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి, మనం ధైర్యం కోల్పోకుండా విజయం సాధించేలా నడిపిస్తారు. ఇందు మూలంగానే జీవితంలో ఏ పనిని లేదా ఏ కొత్త విషయాన్ని మొదలుపెట్టాలన్నా ఆ సంపత్ వినాయక స్వామిని పూజిస్తారు అని అన్నారు. గురువారం ఉదయం నుండి ఆలయంలో బ్రహ్మశ్రీ జోషుల చిట్టిబాబు నేతృత్వంలో ఆలయం ప్రధాన అర్చకులు కావూరి బాలకృష్ణ శర్మ సంప్రోక్షణ కార్యక్రమములు నిర్వహించారు 2007లో నిర్మించిన ఈ ఆలయం 15వ సంవత్సరము నుండి సంకటహర చతుర్థి నాడు శ్రీ లక్ష్మీ గణపతి హెూమములు నిర్వహిస్తున్నట్లు పద్యంలో 9వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మొక్కజొన్న క్వింటా మద్దతు ధర రూ.1962తో కొనుగోలు చేస్తాం : జేసి వెల్లడి



ప్రభాతవార్త–ఏలూరు :ఏలూరు జిల్లాలో రబీ సీజన్ లో పండించిన మొక్కజొన్నను క్వింటాకు మద్దతు ధర రూ. 1962 కొనుగోలు చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జేసి ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ అద్యక్షతన జిల్లాస్థాయి కొనుగోలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2022–23 రబీ సీజన్ లో సాగుచేసిన మొక్కజొన్నను రైతు భరోసా కేంద్రాల్లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యాన కొనుగోళ్లు ప్రారంభించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. మొక్కజొన్న విక్రయించాలనుకునే రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు పంట శాంపిల్స్ తీసుకువచ్చి నాణ్యతా ప్రమాణాలతో సరిచూచుకోవాలన్నారు. శాంపిల్స్ పరిశీలన, ఈ–క్రాప్, ఈ–కెవైసి నమోదైన రైతులను రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు తమ తమ రైతు భరోసా కేంద్రాల వద్ద సంప్రదించాలన్నారు. కావున రైతులందరూ మే 12వ తేదీలోపు (12.05.2023) తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ అవకాశాన్ని మొక్కజొన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని జేసి కోరారు.

## పంటపొలాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి కన్నబాబు



పాలకోడేరు , మే 5. ప్రభాతవార్త :జిల్లాలో వరి పంట పొలాలను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తో కలిసి పరిశీలించిన రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ కమిషనర్, పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కే. కన్నబాబు .శుక్రవారం పాలకోడేరు మండలం మోగల్లు , దోసలవు పుంత గ్రామాలలో రైతుల పంట పొలాలను జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల పంటలు నష్టపోకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆయన రైతులకు సూచించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఆయన రైతులకు ధైర్యం చెప్పారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని అంతా కూడా ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. దళారుల బారిని పడి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి , జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి , భీమవరం ఆర్డీవో దాసిరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, పాలకోడేరు మండలం తాసిల్దార్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు

పెనుమంట్ర, మే–05, ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డిని జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు. గుమ్మడి జకరయ్య, జిల్లా ట్రెజరర్ గుర్రం చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు, ఏసుబాబు, శ్రీనివాసరావు, రాంబాబు, ఆకుల బాబు రాజేంద్రప్రసాద్. జిల్లా జాయింట్ సెక్రెటరీలు కొల్లాటి లక్ష్మి, యార్లగడ్డ రాజు, పద్మశ్రీ ముత్యాలు, శ్రీహరి, వీర వెంకట సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు, పెంటయ్య, వెంకట సూర్యనారాయణ, జయరామ్, క్రీడలు ప్రచార కార్యదర్శి, మండలంక శీను, జిల్లా ఈసీ మెంబర్లు, నాగేశ్వరరావు, అప్పారావు, దాసు, కృష్ణ స్వామి, విజయలక్ష్మి, మరియు భీమవరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కెనడీ, పంపన సురేష్, నర్సాపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, సత్తిబాబు, శ్రీనివాసు, తాడేపల్లిగూడెం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, చెల్లయ్య, ముత్యాలు పాల్గొన్నారు.





# బాబర్ ఆజమ్ అరుదైన వరల్డ్ రికార్డ్!

**కరాచి:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డు సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా ఐదువేల పరుగులు పూర్తిచేసిన బ్యాటర్‌గా రికార్డుసాధించాడు. బాబర్ 97 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు. గతంలో వేగవంతమైన ఐదువేల పరుగులు రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజబ్యాటర్ హాషీమ్ ఆమ్లాపేరిట ఉంది. ఆమ్లాకు ఈ మైలురాయిని దాటేందుకు 101 ఇన్నింగ్స్ అవసరం అయ్యాయి. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో 19 పరుగుల వద్ద బాబర్ ఐదువేల పరుగుల మైలురాయిని దాటేసాడు. గత ఏడాది బాబర్ హాషీమ్ ఆమ్లా పేరిట ఉన్న వేగవంతమైన నాలుగువేలపరుగుల రికార్డును స్వల్పతేడాతో వదిలేసాడు. ఆమ్లా 81 ఇన్నింగ్స్‌లో ఈఫీట్ సాధిస్తే బాబర్ 82 ఇన్నింగ్స్‌లో ఆఫీట్‌సాధించాడు. రెండేళ్లుగా ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న బాబర్ ఐదువేల పరుగులు పూర్తిచేసిన 14వ పాకిస్థానీ క్రికెటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న నాలుగో వన్డేలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్ 28 ఓవర్లుముగిసేసరికి మూడు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. భీకర ఫామ్‌లో ఉన్న ఫకర్‌జమాన్ 14 సత్వరమే ఔట్ కాగా షాన్‌మసూద్ 44, మహ్మద్ రిజ్వాన్ 24 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. బాబర్ ఆమ్ 55, అఘాసల్మాన్ ఏడుపరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పాక్ ఇదివరకే 3:0 సిరీస్‌తో కైవసంచేసుకుంది. ఈ మ్యాచ్‌కాకుండా సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉంది. అంతకుముందు ఈపర్యటనలో ఐదు జట్లమధ్యజరిగినైదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌డ్రాగాముగిసింది.



# ఆసీస్ ప్లేయర్లు ఐపిఎల్‌ను వదిలేలా లేరు!

## ఐపిఎల్ ప్లేయర్లపై మైకేల్ క్లార్క్ అసహనం

**సిడ్నీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, యాషెస్ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా ఆటగాళ్లు సిద్ధం అవుతుంటే, మరోపక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌లో ఆసీస్ ఆటగాళ్లు ఆడుతుండటంపై ఆసీస్ మాజీ ప్లేయర్ మైకేల్ క్లార్క్ మండిపడ్డాడు. ఆసీస్ ప్లేయర్లు జోష్ హేజిల్‌వుడ్‌పై తీవ్రస్థాయిలో క్లార్క్ మండిపడ్డాడు. హేజిల్‌వుడ్ ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎందుకు ఆడుతున్నాడో అర్థం కావడంలేదని ఓ పక్క ఆసీస్ ప్లేయర్లంతా యాషెస్ టెస్టుసిరీస్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు సిద్ధం అవుతుంటే జోష్ హేజిల్‌వుడ్‌మాత్రం భారత్‌లోనే ఉన్నాడని విమర్శించారు. నెట్స్‌లో అందరికంటే ఎక్కువగా బౌలింగ్‌చేస్తూ కనిపించాడని, ఆతనికి ఏవిధంగా ఉపయోగమని వీరు ఐపిఎల్ ఆడకుండా ఉండలేక పోతున్నారని, భారత్‌కు మేం ఆడలేం అని చెప్పే ధైర్యంలేకనే ఐపిఎల్ ఆడుతున్నారని క్లార్క్ వెల్లడించాడు. ఆసీస్ ప్లేయర్ గ్రీస్‌తో మాట్లాడానని, కానీ ఆతడు మాత్రం ఐపిఎల్ ఆడతానని చెప్పాడు. ఆసీస్ క్రికెట్‌బోర్డు ఐపిఎల్‌కంటే డబ్బులు ఎక్కువ ఇస్తే తప్ప ఐపిఎల్‌ను వదిలేలా లేరని క్లార్క్ అసహనం వ్యక్తంచేసాడు. ఆసీస్ టెస్టు జట్టులోని హేజిల్‌వుడ్ ఆర్సీబీకి ఆడుతున్నాడు. గ్రీన్ ముంబయి ఇండియన్స్, డేవిడ్ వార్నర్ ఢిల్లీకేపిటల్‌న కెప్టెన్‌గాను ఉన్నారు. వీరు ఆసీస్ టెస్టుజట్టులో కీలక ఆటగాళ్లు. ఇటీవలే గాయంనుంచి కోలుకున్న హేజిల్‌వుడ్ ఆర్సీబీ తరపున లక్నోతో బరిలోకి దిగాడు. మూడు ఓవర్లు వేసి 15 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు హెలెన్ స్కీవర్ గుడ్‌బై

**లండన్:** ఇంగ్లండ్ స్టార్ మహిళాక్రికెటర్ కేథరీన్ హెలెన్ స్కీవర్ బ్రంట్ 19 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలుపలికింది. అంతర్జాతీయ క్రికెట్ లోని అన్నిఫార్మాట్లనుంచి వైదొలుగుతున్నట్లు ఆమె ప్రకటించింది. ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున బ్రంట్ చివరిసారిగా ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలో జరిగిన టి20 వరల్డ్‌కప్‌లో పాల్గొన్నది. 2004లో అంతర్జాతీయ క్రికెట్‌కు వచ్చిన 37 ఏళ్లబ్రంట్ ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్‌ల్లో ఒక టి20 ప్రపంచకప్‌లోభాగంగా ఉంది. రైట్ ఆర్మ్ ఫాస్ట్ బైలర్, లోయర్ ఆర్డర్‌లో ఉపయోగకరమైన బ్యాటర్ అయిన బ్రంట్ 14 టెస్టుల్లో 51 వికెట్లు 184 పరుగులుతీసారు. 141 వన్డేల్లో 170 వికెట్లు 1090 పరుగులుచేసాడు. 112 టి20ల్లో 114 వికెట్లు 590 పరుగులుచేసింది.

బ్రంట్ టెస్ట్‌ల్లోమూడుసార్లు, వన్డేల్లో ఐదు సార్లు ఐదు వికెట్లను తీసిన రికార్డునమోదుచేసింది. ఈమె ఖాతాలో రెండు వన్డే హాఫ్‌సెంచరీలు, ఒక టెస్ట్ అర్ధశతకం కూడా ఉన్నాయి. కెరీర్ చివరివరకూ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన బ్రంట్ ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాలుగుసార్లు ఎంపికయింది. బ్రంట్ 2009 టీ20 ప్రపంచకప్‌ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఉత్తమప్రదర్శన చేసింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ గెలిచింది. బ్రంట్ 2022మేలో సహచర మహిళాక్రికెటర్ నాట్ స్కీవర్‌ను వివాహం చేసుకుంది.




# ఎంఎస్‌ధోనీ బయోపిక్ మళ్లీ విడుదల

ముంబయి: దివంగత బాలివుడ్‌నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ అభిమానులకు గుడ్‌న్యూస్‌వచ్చింది. ఆయన నటించిన ఎంఎస్‌ధోనీ ది అన్‌టోల్డ్ స్టోరీ ఇపుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో మళ్లీ విడుదల ట్రెండ్ నడుస్తోంది. ఇప్పటికే అలా ఎన్నో సినిమాలు బాక్సాఫీస్‌వద్ద దుమ్మురేపాయి. టీమిండియా క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా 2016లో విడుదలయి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలతిచింది. ఈ చిత్రంలో సుశాంత్‌సింగ్‌దోనీ పాత్రలో నటించగా దిశా పటాని, కియారాఅద్వానీలు హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు ముందు, ఆ తర్వాతకూడా పలుక్రీడాకారుల బయోపిక్‌తో సినిమాలు వచ్చినా ఎంఎస్‌ధోనీ చిత్రానికున్నంత ఎఫెక్ట్ రాలేదు. వసూళ్లు సాధించలేదు. ఇపుడుఐపిఎల్ సీజన్‌కూడా నడుస్తుండటంతో అటు క్రికెట్, ఇటు సినీ అభిమానులకోసం ఈసినిమాను ఈనెల 12వ తేదీ మరోసారి ప్రేక్షకులకోసం విడుదల చేస్తున్నారు. మహీ ఫిర్ ఆరహాహై అన్న ట్యాగ్‌లైన్‌తో ఇపుడు ప్రచారం కూడాప్రారంభించారు.

# సూర్యభాయ్‌కి డబ్ల్యుటిసికి ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో మంచి ఫామ్ అందుకున్న స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్‌ను ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టీమ్‌కు పంపించేయోచనలో బిసిసిఐ ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేసిరీస్‌లో వరుసగామూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు ఐపిఎల్ 2023ను కూడా విఫల హీరోగానే ప్రారంభించాడు. ఇపుడు మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. చివరిగా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడు అర్ధశతకాలుసాధించాడు. ఈ క్రమంలోనే ఆతడిని డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు పంపించాలని బిసిసిఐ భావిస్తోంది. అద్భుత ఫామ్ చూపించిన సూర్య భాయ్ రంజీట్రోఫీలో కూడా పర్వాలేదనిపించాడు.

దీనితో ఆతనికి టెస్టుల్లోకూడా ఛాన్స్ ఇవ్వాలని బిసిసిఐ భావించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో అయ్యర్‌కు గాయం కావడంతో సూర్యకు ఛాన్స్‌వచ్చింది. గతంలోని వైఫల్యాలు పట్టించుకోకుండా సూర్యకుమార్‌కు డబ్ల్యుటిసి ఫైనల్ ఆడించేందుకు పంపించాలనే భావనలో బిసిసిఐ ఉంది.



# డగౌట్‌లో కోచ్‌లు గ్రౌండ్‌లోకి దేనికి?

## గంభీర్, కోహ్లీ వివాదంపై మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఓపెనర్ లక్నో సూపర్‌జెయింట్స్ మెంటార్ గౌతమ్ గంభీర్‌పై ఇంగ్లండ్‌మాజీ క్రికెటర్‌మైఖేల్ వాన్‌అగ్రహం వ్యక్తంచేసాడు. కోచ్‌లు డగౌడ్‌లోనే ఉండాలని మైదానంలోకి రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. కోహ్లీతో గొడవపై స్పందించిన మైఖేల్ వాన్ గంభీర్ తీరును తప్పుపట్టాడు. ఆట గాళ్ల మధ్యవివాదంతలెత్తితే కోచ్‌లో మధ్యలో దూరిపోవాల్సిన అవసరం లేదంటూ గంభీర్ తీరును తప్పుపట్టాడు. కోచ్‌లు సంయమనం పాటించాలని సూచించాడు. మైదానంలో ఆట గాళ్లు గొడవలు పడటం సహజమని ఆటలో భావోద్వేగాలు కూడా మిళితమై ఉంటాయని, అలా అని ప్రతిరోజూ ఇలాంటి వివాదాలు జరగ వని అన్నాడు. ఏదేమైనా ఇలాంటివి జరిగినపుడు కోచ్‌లు సంయమనం పాటించాలని, క్రికెటర్లు కాకుండా ఇతర సహాయ సిబ్బంది ఆటలో ఎందుకు జోక్యంచేసుకుంటారో నాకు అర్థం కావడంలేదని అన్నాడు.

మైదా నంలోజరిగింది మైదానం వరకే పరిమితం చేయాలని, గొడవ పెద్దది చేయకూడదన్నాడు. ఇద్దరు ఆటగాళ్లమధ్య వాగ్వాదం జరిగితే వాళ్లే కాసేపటికి సర్దుకుంటారని, డగౌట్‌లో కూర్చోవాల్సిన కోచ్‌లు వెళ్లిమధ్యలో దూరిపోకూడదని సూచించాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో నుంచి గమనిస్తూ పరిస్థితిని గమనించి అందుకు తగ్గచర్యలు తీసుకోవాలని అన్నారు.

# తగ్గిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, మే 5:** డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు డిసెంబర్ 2020 తర్వాత ఈ ఏప్రిల్‌లో కనిష్టస్థాయికి చేరాయి. ఏప్రిల్‌లో కేవలం 1.60 మిలియన్ ఖాతాలు మాత్రమే ఓపెన్ అయ్యాయి. 18నెలలుగా అస్థిరమైన మార్కెట్లు, ఆకర్షణీయమైన ధరలతో కూడిన భారీ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు లేకపోవడం, ముఖ్యంగా స్మాల్, మిడ్ క్యాప్ సెగ్మెంట్లలో తగ్గుదల వంటి కారణాల వల్ల డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు తగ్గుముఖం పట్టాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య 116.04 మిలియన్లను దాటింది. ఇది ఒక నెల క్రితం కంటే కేవలం 1.6 శాతం ఎక్కువ. ఒక సంవత్సరం క్రితం కంటే 26శాతం పెరిగింది. సెప్టెంబరు 2021 నుంచి మార్చి 2023 మధ్య సెన్సెక్స్ 0.23 శాతం, నిఫ్టీ 1.5శాతం పడిపోయాయి. అయితే ఈ కాలంలో బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఒక్కొక్కటి 4శాతానికి పైగా పడిపోయాయి. మార్కెట్‌లో ఇటీవలి అధిక అస్థిరత ఫలితంగా కొత్త తరం క్రియాశీల వ్యాపారులకు నష్టాలు వచ్చాయి. దీంతో చాలా మంది మార్కెట్ నుంచి నిష్క్రమించారు. మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్‌లు) స్థిరమైన వృద్ధి నెలకు రూ.14వేల కోట్లను అధిగమించడం, మార్కెట్‌కు సానుకూల పరిణామంగా చెబుతున్నారు. డీమ్యాట్ ఖాతాలపై ఆసక్తి కోల్పోవడానికి ఐటి రంగంలో కొనసాగుతున్న సంక్షోభం కూడా కారణమని కొందరు విశ్లేషకులు పేర్కొన్నారు. కొత్త ఖాతా తెరవడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐటి, తీవ్రమైన అనిశ్చితిలో ఉందని చెబుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోం సౌకర్యాల లభ్యత తగ్గడం, ఎక్స్ఛేంజ్ మార్జిన్‌లను కఠినతరం చేయడం కూడా మార్కెట్ కార్యకలాపాల క్షీణతకు కారకాలు కావచ్చని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ రీసెర్చ్, ప్రశాంత్ తాప్సే అన్నారు. 2021 అక్టోబర్‌లో అత్యధికంగా 3.5 మిలియన్ల డీమ్యాట్ అకౌంట్లు ఓపెన్ చేశారు. ఆ తర్వాతి మూడు నెలలు కూడా డీమ్యాట్ ఖాతాలు భారీగా ఓపెన్ అయ్యాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. అమెరికా ప్యాక్‌వెస్ట్ బ్యాంక్‌కార్ప్ కూడా పతనం అంచుకు చేరుకుందన్న వార్తలు ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. మరోవైపు ఐరోపా కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా ఆర్థిక, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 694.96 పాయింట్లు క్షీణించి 61,054.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 186.80 పాయింట్లు క్షీణించి 18,069 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని ప్లాంట్ నుంచి వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభమైనట్లు గ్రీన్‌ప్లై ఇండస్ట్రీస్ ప్రకటించింది. కంపెనీ షేరు శుక్రవారం 9.32 శాతం పెరిగి రూ.156 వద్ద నిలిచింది.




# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్

**వాషింగ్టన్, మే 5:** భారత మార్కెట్‌పై ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పటితో పోలిస్తే, భారత్‌లో మధ్య తరగతి కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. వీరిలో కొంత మందైనా ఐఫోన్ కొనే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో భారత విపణి కీలక దశకు చేరుకుందని తెలిపారు. పరోక్షంగా ఐఫోన్ సహా ఆపిల్ ఉత్పత్తులకు ఆదరణ పెరిగే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పనితీరుపై కాన్ఫరెన్స్ కాల్‌లో షేర్‌హోల్డర్లతో కుక్ మాట్లాడారు. ఆపిల్‌కు భారత్ "అద్భుతమైన మార్కెట్ " అని, కంపెనీ ప్రధానంగా ఇక్కడి విపణిపై దృష్టిసారించిందని అన్నారు. మార్చితో ముగిసిన మూడు నెలల వ్యవధిలో భారత్‌లో ఆపిల్ రికార్డుస్థాయి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. వార్షికంగా చూస్తే రెండంకెల వృద్ధితో బలమైన ఫలితాలు నమోదయ్యాయని వెల్లడించారు. ఆపిల్ బ్రాండ్‌పై ఇక్కడి ప్రజలకు ఉన్న ఆసక్తిని తాను ఇటీవలి పర్య టనలో స్పష్టంగా గమనించినట్లు తెలిపారు. భారత విపణిపై ఎంతో ఆశావహంగా ఉన్న కుక్, సమావేశంలో దాదాపు 20సార్లు భారత్ గురించి నొక్కి చెప్పినట్లు తెలిసింది. కేవలం విక్రయాలపరంగానే కాకుండా ఆయిల్ తయారీ విషయంలోనూ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. చైనా నుంచి ఇతర దేశాలకు విస్తరించే క్రమంలో ఇండియాపై ప్రధానంగా దృష్టిసారించింది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఆపిల్ దాదాపు 5.5 బిలియన్ డాలర్లు విలువ చేసే ఉత్పత్తులను ఎగుమతి చేసింది.



# వాణిజ్యం

# యుఎస్ అధ్యక్షుడితో సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల భేటీ

**వాషింగ్టన్, మే 5:** అల్ఫాబెట్, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీల సిఇఒలతో అమెరికా అధ్యక్షుడు గురువారం భేటీ అయ్యాడు. ఏఐ ఉత్పత్తులను వినియోగానికి తీసుకొచ్చే ముందు అవి సురక్షితమేనని నిర్ధారించుకోవాలని వారికి బైడెన్ సూచించారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ యేడాది ప్రచారానికి నోచుకుంటున్న విషయం విదితమే. చాట్‌జిపిటి ఎన్నో సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. దీనికి వచ్చిన ఆదరణతో సెర్చింజిన్ దిగ్గజం గూగుల్ బార్డ్ పేరుతో అప్లికేషన్‌ను తెచ్చింది. ఇది కూడా చాట్‌జిపిటి మాదిరే పనిచేస్తుంది. ఈ తరహా టూల్స్‌ను లక్షలాది మంది పరీక్షిస్తున్నారు. స్క్రీన్‌ప్లే, రెజ్యూమ్, ఇలా కావాల్సిన ప్రతి అంశంపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం చాట్‌జిపిటి ప్రత్యేకత. దీంతో టెక్నాలజీతో గోప్యతకు భంగం కలుగుతుందన్న ఆందోళన మొదలైంది. చాట్‌జిపిటిని అమెరికా అధ్యక్షుడు కూడా పరీక్షించి చూశారు. ఆర్టిఇఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యక్తులు, సమాజం, జాతీయ భద్రతకు ముప్పుగా మారకుండా రిస్క్‌లను అధిగమించాలని బైడెన్ సూచించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు తమ ఏఐ సిస్టమ్స్ విషయంలో విధానకర్తలతో పారదర్శకంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సమావేశం ఎత్తి చూపించింది. "అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ టెక్నాలజీకంపెనీల అధిపతులతో మాటాడుతూ, టెక్నాలజీ జీవితాలను మెరుగుపరుస్తుంది. కానీ భద్రత, గోప్యత, పౌర హక్కుల విషయంలో ఆందోళనలకు కారణమవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉత్పత్తులు భద్రమేనటూ చట్టపరమైన బాధ్యత తీసుకోవాలి. అవసరమైతే ఈ విషయంలో నూతన చట్టాలను తీసుకురావడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ప్రకటించారు.



# భారత్‌లో డిజిటలైజేషన్ జెట్ స్పీడ్..

**న్యూఢిల్లీ, మే 5:** పెద్దనోట్ల రద్దు, కరోనా వంటి సంక్షోభాల వల్ల పలు దేశాల పరిస్థితి హీన స్థితికి దిగజారిపోయింది. కానీ వీటి కారణంగా భారత్‌లో మాత్రం డిజిటల్ చెల్లింపుల్లో భారీ మార్పులు జరిగాయని చెప్పుకోవచ్చు. రిలయన్స్ జియో మార్కెట్లోకి అడుగుపెట్టడంతో మొదలైన డిజిటల్ విప్లవం, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతూ విస్తరిస్తోంది. వ్యాపారలావాదేవీల్లో డిజిటల్ విధానంలో చెల్లింపుల వాటా 2026 నాటికి 1.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. రానున్న మూడేళ్లలో 50శాతం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుదని అంచనా వేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ పేర్కొంది. అప్పటికి భారతదేశ గృహ వినియోగం మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఎగువ-మధ్యతరగతి, అధిక ఆదాయ విభాగాల ప్రజలు డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా చేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ నివేదించింది. వ్యక్తి-వ్యాపారి విభాగంలోని యుపిఐ చెల్లింపులు కూడా దాదాపు ఒక లక్షకోట్ల డాలర్లు దాటినట్లు పేర్కొంది. ప్రస్తుతం సాంకేతికత, ఆర్థిక రంగం ఊపందుకోవడంతో భారత దేశం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దాదాపు 350-400 మిలియన్ల డిజిటల్ వినియోగదారులతో వచ్చే మూడేళ్లలో సుమారు 50శాతం నగదు రహిత విధాన్ని ఇండియా అవలంభించనున్నట్లు తెలిసింది.

# 250 మందికి మీషో ఉద్వాసన

**న్యూఢిల్లీ, మే 5:** సాఫ్ట్ బ్యాంకు మద్దతు ఉన్న ఇ-కామర్స్ యూనికార్న్ మీషో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 15శాతానికి సమానమైన 251 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఉద్యోగులకుఅంతర్గత ఇ-మెయిల్ ద్వారా సమాచారం అందచేసింది. యేడాది వ్యవధిలో ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. గతంలోనూ 250 మందిని తీసివేసింది. స్థూల ఆర్థిక పరిస్థితులు సవాల్‌గా మారిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు తప్పనిసరైనట్లు మీషో సిఇఒ విదిత్ ఆత్రే లేఖలో పేర్కొన్నారు. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు వారి మేనేజర్లతో వ్యక్తిగతంగా మాట్లాడే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల నియామకాల్లో జాగ్రత్తగా వ్యవహరించాల్సిందని అన్నారు. అలాగే సిబ్బందిని సమర్థంగా వినియోగించుకోవడంలోనూ కొన్ని తప్పులు జరిగాయని వ్యాఖ్యానించారు. వీటిని నివారించడంలో ఇంకా మెరుగ్గా పని చేయాల్సిందని పేర్కొన్నారు. ఉద్యోగం కోల్పోయిన వారికి కంపెనీ తరపున సహకారం అందిస్తామని ఆత్రే తెలిపారు. ఏకకాలంలో 2.5 నుంచి 9 నెలల వేతనాన్ని పరిహారంగా అంద చేస్తామని వెల్లడించారు. ఉద్యోగుల పదవి, పని చేసిన కాలం, వేతనం ఆధారంగా పరిహార ప్యాకేజీ ఉంటుందని పేర్కొన్నారు. బీమా ప్రయోజనాలను కొనసాగిస్తామని తెలిపారు.




# నష్టాల్లో హెచ్‌డిఎఫ్‌సి షేర్లు

**ముంబై, మే 5:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం 6శాతం క్షీణించాయి. విలీన హెచ్‌డిఎఫ్‌సి ఎంటిటి అవుట్‌ఫ్లోలలో 150-200 మిలియన్ డాలర్లను చూడవచ్చని ఇండెక్స్ అగ్రిగేటర్ ఎంఎస్‌సిఐ క్లయింట్‌లకు అప్‌డేట్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు బిఎస్ఇలో 5.56 శాతం క్షీణించి రూ.1,631 కనిష్టస్థాయికి చేరుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి షేర్లు 4.97శాతం పడిపోయి రూ.2,720కి చేరాయి. రెండు కంపెనీల మార్కెట్ విలువ ట్రేడింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే రూ.63,870కోట్లు పడిపోయింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 74శాతం విదేశీ యాజమాన్య పరిమితికి లోబడి ఉంటుంది. ప్రస్తుత విదేశీ పెట్టుబడులు పరిమితి కంటే 15శాతం తక్కువగా ఉంది. అందుబాటులో ఉన్న తాజా షేర్‌హోల్డింగ్ బహిర్గతం ఆధారంగా, కొనుగోలుతర్వాత సంస్థ విదేశీపెట్టుబడులు పరిమితికంటే 15శాతం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.